Te
294.5
S 557 n

శ్రీ

గురులీల

అను

శ్రీ శంకరాచార్యకృత

దక్షిణామూర్తి స్తోత్రము

2231

నకు

టీకాతాత్పర్య వివరణాది సహితము.

Te
294.5
S 557 n

[illegible]ది నాగభూషణ

కృతము,

గనియాత్మకూరు.

టైటిల్ పేజీమాత్రము
శ్రీరామాప్రెస్‌నందు ముద్రితము,
రాజమహేంద్రవరము.
కాపీరైటు] 1929 [వెల 1-0-0

GOVERNMENT OF INDIA
NATIONAL LIBRARY, CALCUTTA.

Class No. 294.5 Te

Book No. Sp 557n

N. L. 38.

MGIP Santh.—S1—30 LNL/58—9-4-59—50,000.

గురులీల

అను

శ్రీ శంకరాచార్యకృత

దక్షిణామూర్తిస్తోత్రము

నకు

టీకా తాత్పర్య వివరణాది సహితము

మల్లాది నాగభూషణ

కృతము

గని యాత్మకూరు.

౧౯౨౦

టి. వి. యన్. గుప్త
రామకృష్ణా బుక్ డిపో
విశాఖపట్నం.

NATIONAL LIBRARY
NO. 3173
DATE 14.12.57
CALCUTTA
SHELF LISTED

బ్రహ్మవిదులకు నమస్కరించి పాఠకులకు మనవిజేయు నది:— శంకరభగవత్పాదుల స్తోత్రములయందు మేటియైన శ్రీదక్షిణామూర్తి స్తవమునందలి శ్లోకక్రమసంఖ్యలోకవాడుక ప్రకారముననేమి, ఇదివరలో బ్రచురింపబడిన గ్రంథములం దున్న విధానముననేమి, తర్కరూపమున వ్యాఖ్యానములను గల్గియలరారుచున్నది.

అస్మద్గురుసాంప్రదాయమున నాశ్లోకములీ గ్రంథమున నున్న క్రమమున బఠింపబడుచు, బోధమార్గమున నుండెను. నానిజగురువులిద్దానిని విశేషార్థ సహితముగ బ్రకటింపదలంచి కాలవ్యవధిచాలక తాముసిద్ధించుటకు పూర్వము నాపై నాభారము మోపిరి. అందుకై పరిశ్రమజేయుచు, యనేకులదరిజేరుచు, మిత్రశిష్య రూపముల వర్తించుచు మార్గభేదము లున్న వారిచే నిరాకరింపబడుచు, కొందరిదయకు బాత్రుడనౌచు, కొలదివిషయము లెఱింగినపిదప గురులీల యనుపేర నాస్తోత్రమును, నికకొన్ని కీర్తనలను గూర్చి ముగించితిని. ఈ కృషియందు సహాయభూతులగు మిత్ర గురు రూపముల వర్తించిన శ్రీయుతులగు, గొంది యంజయ్య, చివుకుల శ్రీరామశాస్త్రి, ఆదిరాజు తిరుమలరాయాదులకు కృతజ్ఞుడను.

వేదాంత విద్యావిశారదులకు, పండితులకిద్దానిని విన్పించి వారిదయావాత్సల్యములంది యాజ్ఞబొంది దీనిని ప్రకటింప సాహసించితిని. సామాన్యదోషముల దిద్దుకొనగలరు.

గురువాక్యానుసారము దీనిని వ్రాయగలిగినందులకు, వారికే కృతినివ్వగల బుద్ధియున్నందులకు, నూతన విధానమున నీస్తోత్రరాజమును బోధరూపమున సోదరుల కివ్వజాలినందుల కానందించుచు, నాంధ్రభాషామతల్లికి నాపైగల్గిన కరుణకు నమస్కరించుచు విరమించుచున్నాను.

ఇట్లు విధేయుఁడు.
మల్లాది నాగభూషణమ్.
గనాతుక్కూరు.

13 పేజీలో దిద్దుబాటు:— 2పంక్తిచివరనుండి 3పంక్తి చివరకిట్లు దిద్దుకొనవలెను. "గురుతరపదార్థములగుచున్నవి శబ్దగుణాకాశముకన్నను నిర్విషయముసుకరావ్యము" దీని వెంటనే 4 వ పంక్తి చదువుకొనవలెను.

కృతిసమర్పణము.

శ్రీధరస్వామిని సేవించి రామడ్గు
శివరామ దీక్షిత సేవచేసి
అమలు కంబాలూరి అప్రాయనుతియించి
వరిశె చన్నయ్యకు శరణు సలిపి
ప్రేమ మల్లెపెద్ది కృష్ణబ్రహ్మము గొల్చి
శుభకర్ణ సింగుకు సాక్కెమ్రొక్కి
ఆత్మ నెంచిశరశి వానంద నాథేంద్రు
డను చివుకులసాంబయ గురు వరుని

రాముడై వెల్గు వలివేటి రామకృష్ణ
పాదపద్మంబు నెమ్మది బాదుగొలిపి
దేశికఋణంబు నెల్లైన దీర్పదలచి
కృతినొసంగితిని వ. రామకృష్ణునకును
బుధజన విధేయుడను మ॥ నాగభూషణుండ

ఓం

శ్రీ గురులీల.

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీపరశివానందనాథేంద్రస్వామి పరబ్రహ్మణేనమః.

శ్రీ రామకృష్ణగురుపరబ్రహ్మణేనమః.

గురుపూజాక్రమము.

వందేగురుం సాంబయయోగిశిష్యం
వల్వేటివంశార్ణవపూర్ణచంద్రం
వేదాంతవేద్యం ఘనరాజయోగిం
సచ్చిత్సుఖం నిష్కళరామకృష్ణం॥

శ్లో॥ గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవోమహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీగురవేనమః॥

ఆచమ్య.

ఓం సద్యోజాతాయనమః
ఓం వామదేవాయనమః
ఓం అఘోరాయనమః
ఓం తత్పురుషాయనమః
ఓం ఈశాన్యాయనమః.

ఉత్తిష్ఠంతు భూతపిశాచాః యే తే భూమిభారకాః ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే. ఓం భూః ఓం భువః ఓగ్ం సువః ఓం మహః ఓం జనః ఓం తపః ఓగ్ం సత్యం ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ ఓమాపో జ్యోతిరసో మృతం బ్రహ్మభూర్భువస్సువరోం.

మమోపాత్త దురితక్షయద్వారా - అస్యశ్రీగురుకుల గోత్రేభ్యో - అస్మాకం గురుకుల సాంప్రదాయ భక్తానాం శాంతిశమదమాది భక్తిజ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం - అనుభవజ్ఞాన సాక్షాత్కార సిద్ధ్యర్థం - శ్రీగురుచరేశ్వర ప్రీత్యర్థం శ్రీసద్గురు పరబ్రహ్మపూజాముపాసిష్యే.

తదంగకలశపూజాంకరిష్యే.

కలశస్యముఖేవిష్ణుః కంఠేరుద్ర స్సమాశ్రితః
మూలే తత్రస్థితో బ్రహ్మమధ్యే మాతృగణాఃస్థితాః।
గంగేచ యమునేకృష్ణే గోదావరి సరస్వతి
నర్మదేసింధుకావేరి జలేస్మిన్ సన్నిధింకురు॥

శ్లో॥ బ్రహ్మానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిమ్
ద్వంద్వాతీతం గగనసదృశం తత్వమస్యాదిలక్ష్యమ్
ఏకంనిత్యం విమలమచలం సర్వధీసాక్షిభూతమ్
భావాతీతం త్రిగుణరహితం సద్గురుం తంనమామి॥

శ్రీసద్గురుదేవతాపూజాప్రారంభః.

శ్రీసద్గురుదేవతాయైనమః ఆధ్యాయామి ఆవాహయామి శ్రీ......శురీ యంత్రసహిత ఆసనం సమర్పయామి. అర్ఘ్యం సమర్పయామి. పాద్యంసమర్పయామి. గంధపుష్పధూపదీప నైవేద్యనీరాజనాది సకలరాజోపచారం సమర్పయామి. ఆత్మ ప్రదక్షిణనమస్కారాన్ సమర్పయామి॥

శ్లో॥ సర్వాధారా సగుణవిగుణా సర్వభూతాదివాసా
సర్వాధ్యక్షా సకలవరదా సర్వవాగీశరేశా
సర్వవ్యాపీ సదయహృదయా సర్వసర్వాంతరాత్మా
సర్వాతీతా సమరసమయా సచ్చిదానందరూపా॥

తదంగపూజాం కరిష్యే.

ఓం - నం- పృథ్వీతత్త్వాత్మనే శ్రీగురుపరమాత్మనేనమః సద్యోజాతాయనమః పాదంపూజయామి ఆత్మనమస్కారం సమర్పయామి గంధంసమర్పయామి.

ఓం- మం- జలతత్త్వాత్మనే శ్రీగురుపరమాత్మనేనమః వామదేవాయనమః కటింపూజయామి. ఆత్మనమస్కారం సమర్పయామి. రసం సమర్పయామి.

ఓం - శి- అగ్నితత్త్వాత్మనే శ్రీగురుపరమాత్మనేనమః అఘోరాయనమః ఉదరంపూజయామి. ఆత్మనమస్కారం సమర్పయామి. రూపంసమర్పయామి.

ఓం- వాం- వాయుతత్వాత్మనే శ్రీగురుపరమాత్మనేనమః.
తత్పురుషాయనమః కంఠంపూజయామి. ఆత్మ
నమస్కారం సమర్పయామి. స్పర్శంసమర్పయామి
ఓం- యం- ఆకాశతత్వాత్మనే శ్రీగురుపరమాత్మనేనమః
ఈశాన్యాయనమః శీర్షంపూజయామి. ఆత్మనమ
స్కారం సమర్పయామి. శబ్దంసమర్పయామి.
ఓం- ఓం- అక్షరతత్వాత్మనే శ్రీగురుపరమాత్మనేనమః
ప్రజ్ఞానాయనమః పాదాంగుష్ఠం పూజయామి.

శ్లో॥ పంచపంచవ్యాపీక దేహమనోచతుష్క పరస్పరమ్
పంచభూతజగత్త్రియాది సమస్తధర్మవిలక్షణమ్
పంచకోశ సకామషడ్గుణమిాశ శబ్దమచేతనం
ప్రాతరేవహి మానసాంతర్భావయేగురుపాదుకాం॥

తదభిషేకంకృత్వా.

ఓం శ్రీరామకృష్ణాయనమః
ఓం పూర్ణాయనమః
ఓం స్వేచ్ఛాయనమః
ఓం సర్వాధారాయనమః
ఓం శుద్ధాయనమః
ఓం నిర్మలాయనమ.
ఓం నిర్లేపాయనమః
ఓం నిర్వాసనాయనమః
ఓం నిరాలంబాయనమః
ఓం నిత్యశుద్ధతత్వ పరిపూర్ణాయనమః
ఓం అఖండ సచ్చిదానంద పరబ్రహ్మణేనమః
ఓం పరశివానందనాథేంద్ర స్వామిపరమాత్మనేమః
(ఇదియేతీర్థము)

శ్లో॥ పంచవర్ణసుఖం సమస్తఋషీవిచారణకారణమ్
చంద్రసూర్యచిదగ్నిమండల మండితాం ఘనచిన్మయం
చిత్కళాపరిపూర్ణమాంతర చిత్సమాధినలక్షణం
ప్రాత రేవహిమానసాంతరే భావయేగురుపాదుకాం॥

పుష్పైః పూజయామి.

ఓం శ్రీరామకృష్ణాయనమః	ఓం నిరాలంబాయనమః
... ...	... ...
... ...	ఓం పరశివానందనాథేంద్ర
ఓం నిర్వాసనాయనమః	స్వామిగురుపరమాత్మనేనమః

శ్లో॥ అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరం
తత్పదందర్శితంయేన తస్మైశ్రీగురవేనమః॥

శ్లో॥ స్థావరం జంగమంవ్యాప్తంయత్కించిత్ సచరాచరం
తత్పదం దర్శితంయేన తస్మైశ్రీగురవేనమః॥

శ్లో॥ చిన్మయంవ్యాపితం సర్వం త్రైలోక్యం సచరాచరం
అస్తిత్వం దర్శితంయేన తస్మైశ్రీగురవేనమః॥

శ్లో॥ యస్యప్రసాదాదహమేవ సర్వం
మయ్యేవ సర్వం పరికల్పితంచ
ఇత్థం విజానామి సదాత్మరూపం
తస్యాంఘ్రిపద్మం ప్రణతోస్మినిత్యం॥

నైవేద్యం సమర్పయామి.

ఓం

గురులీల

శ్రీ శంకరాచార్యకృత

దక్షిణామూర్తి స్తోత్రము

శ్రీ సద్గురుభ్యో నమః

వందే గురుం సాంబయయోగి శిష్యం
వల్లూటి వంశార్ణవ పూర్ణచంద్రం
వేదాంతవేద్యం ఘనరాజయోగిం
సచ్చిత్సుఖం నిష్కళరామకృష్ణం

శ్లో॥ గురుర్ బ్రహ్మాగురుర్ విష్ణుర్
గురుర్ దేవో మహేశ్వరః
గురు స్సాక్షాత్పరబ్రహ్మ
తస్మై శ్రీ గురవేనమః

టీ. గురుః=గురుతరపదార్థమే=అన్నిటికన్న పెద్దవస్తువే
బ్రహ్మా=బృహత్పదార్థము=పెద్దవస్తువు
గురుః=ఆబృహత్పదార్థమే
విష్ణుః=సర్వమునందు వ్యాపించియున్నవాడు
గురుః=ఆబృహత్పదార్థమే

దేవో=దివియందును నున్నవాడు=అనగా ఆకాశమందును వ్యాపించియున్నవాడు. (సర్వమును) తనయందులయింప జేసుకొనువాడు

మహేశ్వరః= (సృష్టిస్థితిలయములకు త్రిమూర్తు లధికారు లున్నారని వ్యవహారముండుట) త్రిమూర్తులకు ప్రభువు మహాత్మునకును ప్రభువు=గొప్పకును ప్రభువు అనగా సకల చరాచరజగత్తును కల్పించు మూలమాయకును అభిన్నశక్తికిని ప్రభువు.

గురుః=ఆబృహత్పదార్థమే

సాక్షాత్=కేవలము

పరబ్రహ్మ=ప్రకృతికిని మూలమాయకును పరమందున్న బ్రహ్మము

తస్మై=అట్టి

శ్రీ=స్వయంశక్తి యుతుడగు అనగా సకల చరాచరజగత్తున కాధారమగు స్వీయమాయాయుక్తుడగు

గురవేనమః=ఆగురుతరపదార్థమునకు నమస్కారము.

తాత్పర్యము—సకలచరాచరసృష్టి యెవనిసత్తామాత్రమున జరుగుచున్నదో యాయచింత్య శక్తివంతుడగు పరమాత్మ ప్రకృతికిని పరముందుండుట పరబ్రహ్మమనియును వ్యవహారమందలి త్రిమూర్తులకును ప్రభువగుట మహేశ్వరుడనియు

సకలచరాచర జగత్తును కల్పించు మహత్తు లేక మాయకును నతీతమగుట మహేశ్వరుడనియును ఆకాశమందును అనగా దివియందును వ్యాపించియుండువాడగుట దేవుడనియును సకలమునందును వ్యాపించియుండువాడగుట విష్ణువనియును బృహత్పదార్థమగుట జగన్నిర్మాణకుడగుట బ్రహ్మయనియు సకలపదార్థములకన్న గురుతరమగుట గురువనియును పేరు. అట్టి సర్వోత్కృష్టమగు గురునికి నమస్కరించుచున్నాను.

దృశ్యమగు నీ ప్రపంచమును జూచుచున్నాము. పృథ్వ్యప్తేజోవాయురాకాశములను పంచభూతసమ్మేళనమే యగుట ప్రపంచము దృశ్యమగు నేపదార్థమైనను నీ యైదింటిలో నంతర్భూతమే యగును. పృథ్వియే గురుతరపదార్థమన్నచో నంతకన్న విరివియై జలమున్నది. పృథ్వియనిన ఘనతరపదార్థముగా దీసుకొనవలయును. అట్లు గైకొన్నను ద్రవపదార్థమే యింతకన్న మిక్కుటమైయున్నదని భూగర్భశాస్త్రవేత్తలు ఖగోళశాస్త్రజ్ఞులు నిర్ణయించియున్నారు. ఈపృథ్వీజలములయందంతర్భూతమై యగ్నియున్నదనియును, నసంఖ్యనక్షత్రములు సూర్యుడు నీయగ్నిచే మిళితములై యున్న ద్రవపదార్థములనియును, అగ్నిచేతనే ప్రకాశించుచున్నారనియు, వారలేనిర్ణయించిరి. అందుచేత భూజలములకన్న యగ్ని గురుతరపదార్థమని యంగీకరింపవలయును.

వీనియన్నిటిని జుట్టుకొని వాయుపదార్థముండుట వీనికన్న సదియే గురుతరమైయున్నది. ఈభూజలాగ్ని వాయుపదార్థములుండుట కొరకు ఖాళీయుండవలయును. అది యాకాశమే యగుటనాకాశమే గురుతరపదార్థమని స్పష్టపడుచున్నది. సులభగోచరము.

ఈయవకాశమే గురుతరపదార్థమందుమా? ఈరైదింటి విషయములగు శబ్దస్పర్శరూపరసగంధంబులను, వీని చేరికవలన గలుగుచుండిన వివిధనామరూపాత్మకమగు పదార్థములను బ్రకాశింపజేయుచు వ్యాపారాదులకు సహాయభూతమగు శక్తిని మరువరాదు. అది వాయువును వీవజేయుచున్నది. పిపీలికాది బ్రహ్మపర్యంత మాశక్తిలేకున్న నిర్వ్యాపారమై యుండవలసినదే. అదిచరాచర జగత్తునందు - శక్తి- శక్తి- యను నేకనామముతో వ్యవహరింపబడుచున్నది. మాట్లాడు శక్తి, ఆట్లాడుశక్తి, కాల్చుశక్తి, చల్లార్చుశక్తి, వెల్తురిచ్చుశక్తి, పోషించుశక్తి, పుట్టించుశక్తి, లయించుశక్తి చూచుటకు వివిధములుగా నున్నను శక్తియొక్కటే యను స్వాతమైయున్నట్లు గోచరమగుచున్నది. వీవనను వీచుశక్తి, ట్రాంకారును లాగుశక్తి వెల్తురొసంగుశక్తి, రోగములమాన్పు శక్తి యని విద్యుత్తు యొక్కశక్తియుయ్యెను వివిధముగదోచు

నట్లును, నది యొక టయగునట్లును నాశక్తియు నొకటియని గ్రహింపగలము.

శక్తియునునప్పుడు కలవాడుండవలయును. ఆశక్తిగల వాడు తెలియబడుటలేదు. శక్తియేయూహించుట కలవిగాకున్నప్పు డాయచింత్యశక్తిగల వానిని గాంచుటెట్లు. తెలియుటెట్లు. ఆశక్తి జగత్కార్యమప్పుడు ద్యోతకమగును. లేనప్పుడు తెలియబడదు. తెలియబడకునన నున్నదను నిశ్చయము. వివిధరీతుల మారుచున్న నీజగద్వ్యాపార మొకప్పుడు లేకుండబోవచ్చును. అప్పుడాశక్తి యునికియును లేదనవచ్చును. ఉండినమార్పుండును. లేకున్న లేదు. శక్తియుండిన వ్యాపారముండుట మనయనుభవము. ఈపంచభూతములుశక్తి. తత్కార్యములు లేకుండిన నింకనుండునదియేమి. కొండలు శూన్యమందుడు. అదివీనియన్నిటి కాధారముగదా. అదివీనికన్న నేల బృహత్పదార్థముగాదు. బృహత్పదార్థమగుట బ్రహ్మము. గురుతరపదార్థమగుట గురువు.

శబ్దస్పర్శరూప రసగంధాత్మక మగు భూమికన్న శబ్దస్పర్శరూపరసాత్మకమగు జలము పెద్దది. దానికన్న శబ్దస్పర్శరూపములుగల వహ్ని పెద్దది. అంతకన్న శబ్దస్పర్శాత్మకమగు వాయువు గొప్పది. అంతకన్న శబ్దగుణాత్మకమగు ఆకాశము

గురుతరమైనది. ఆయా భూతములయందొక్కొక్కగుణము తగ్గినకొలది పూర్వము వానికన్న నియ్యవి గురుతరపదార్థగు ణాకాశముకన్నను నిర్విషయమగు శూన్యములగుచున్నవి. బ్రహ్మము గురుతరమైనది. కావున గురువననదియే. చిన్న భూతములయందు పెద్దభూతములు వ్యాపించియున్నవి. వాని యందు గురుతరమైన ఆకాశమువ్యాపించియున్నది. అన్నిటి కన్న గురుతరమగు బ్రహ్మమువీని యందతట వ్యాపించి యుండుటనిజము. అదిసర్వం వ్యాపియగుట దానికే విష్ణువని పేరు. దివియన ఆకాశము దానియందు వ్యాపించుటచే దేవుడు. ఈజగంబున జరుగు మహాత్కార్యము లాయనశక్తి వలననే జరుగును గావున నాగురుతర పదార్థమునకే మహే శ్వరుడనిపేరు. ఈప్రపంచకార్యమంతయు శక్తివలన జరుగు చున్నది. వీనిని కలిగించిన వ్యవహరించిన లయించినశక్తి యాధారమైయున్నది. ఆశక్తినే ప్రకృతియనియు లేక స్వభా వము (నేచర్) అనియు బిలువవచ్చును. దానికిని పరమం దుండుట ఆగురువే పరబ్రహ్మమని యెరుంగవచ్చును. కామ క్రోధాది వృత్తులు సుఖదుఃఖానుభవము లీప్రపంచ సంబంధ ములు. మొద్దునిద్దురయందు జాగరస్వప్న ప్రపంచములు లేకుండుట యప్పటి యనుభవము హాయియని చెప్పుచు న్నాము. అది విషయానందముకన్న శ్రేష్ఠమైనదగుట బృహ

త్తయిన దగుట బ్రహ్మానంద మనవచ్చును. ప్రపంచములు లేనియనుభవమది. అప్పటియనుభవమును నిష్ప్రపంచమును శూన్యమును, నిరాకారమును, రూపరహితముగ నిరూపించ వలసియున్నదాని రూపమును హాయియే యనవలయును. బ్రహ్మానందరూప మనవలయును. అట్లే ప్రపంచములుగాని వీనికతీతమయిన నాశూన్యమును, బ్రహ్మమును, గురువును, బ్రహ్మానందస్వరూపమని యనుటయుదగును. 'హాయి' యజ్ఞానానుభవమని కొందఱందురు. పంచదార తియ్యనిదని కాదని తెలుసుకొనుటలో జ్ఞానాజ్ఞానవార్తలుగాని రుచిని యనుభవించుటలో నావార్తలసంగతములు. అట్లు తెలుసుకొనిన జ్ఞానము తెలియకుండిన నజ్ఞానము. తెలియకుండిన నజ్ఞానమేగాని అనుభవమగు హాయికానందించుటలో ననుభవములో ఆవార్తలకు తావులేదు.

ఆయనుభవమున జ్ఞాని నజ్ఞానదశనుండి యనుభవించుచు నెఱుంగజాలకున్నాడు. జ్ఞాని స్వయంశక్తివలన నెఱుంగుచున్నాడు. ఆనదించుచున్నాడు. తెలుచుగా దానియందు మనసు మగ్నతనందుట వలన ప్రపంచసంబంధ విషయముల నుండి తప్పించుకొని యావిషయఫలములను సుఖదుఃఖాదులంటక మెలంగుచున్నాడు. ఎప్పుడీవిషయఫలము లామనమును నంటవో యాతని యంతఃకరణ ప్రపంచజాలమున

జిక్కకుండుటవలన ముక్తుడగు చున్నాడనియు ప్రతిమానవుడు సాధించవలసిన విషయమదియే యనియు సద్గ్రంథములు ఘోషించుచున్నవి.

ఆయంశములను విపులీకరించి బోధించువానిని గురు వందుము. గురుతరపదార్థ మెరుంగకున్నసత డెట్లామార్గమును బోధించగలడు. "బ్రహ్మవిద్బ్రహ్మైవభవతి" యనివేదవుం బల్కురీతియతడు బ్రహ్మమే గురువేయగును. కావునవతనికి నాగురుతర పదార్థమునకు భేదమేమి? అట్టిగురుమూర్తి సక లజనులకు పూజార్హుడే. శిష్యునకెట్టి వందనీయుడగునో విచా రింపుడు. అందుకే గురువునిట్లు వర్ణించుట.

శ్లో॥ గురుర్బ్రహ్మం గురుర్విష్ణుః
గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ
తస్మై శ్రీగురు వేనమః

టీ॥ గురుః= చీకటియగు యజ్ఞానమునకు నాశనముచే యువాడు

బ్రహ్మం= శిష్యుని హృదయక్షేత్రమున జ్ఞానబోధాం కురముల సృష్టించుటచేత సృష్టివంటివాడు.

గురుః= అజ్ఞానమును బోగొట్టు గురుడే

విష్ణుః=శిష్యహృదయక్షేత్ర స్థాంకురంబుల బోషించు వాడగుట విష్ణునివంటివాడు.

గురుః= ఆగురుడే

దేవో= శిష్యుడు జీవదశయందుండుట యతనినిరక్షిం చువాడగుట యాజీవునికే దేవుడు (లేక) తనయందు లయింప జేసుకొనువాడు

మహేశ్వరః= త్రిమూర్తులవలె మూడుకార్యములను తానొక్కడె జేయ సమర్థుడగుటచేతను అజ్ఞానహరణమున జన్మ రాహిత్యమగుటయు త్రిమూర్తులు కరుణచేత వారివారి లోక పదవు లొసంగువారుమాత్రమే యగుటచేతను వారికన్న గురు డే శ్రేష్ఠుడగుటవలన పరమేశ్వరుడగుచున్నాడు.

సాక్షాత్= కేవలము

పరబ్రహ్మ= బ్రహ్మవిద్ బ్రహ్మైవభవతి యనున్యా యముచొప్పున గురుడు బ్రహ్మమేయగుచున్నాడు. బ్రహ్మము ప్రకృతికి పరమగుట గురుడే పరబ్రహ్మమగుచున్నాడు.

తస్మై= అటువంటు విశేషణములుగల

శ్రీ=బ్రహ్మజ్ఞానయుక్తుడగు

గురువేనమః= గురుమూర్తికి నమస్కారము

తాత్పర్యము= ౨ = అజ్ఞానాంధకారమును నశింప జేయువాడు, శిష్యుని హృదయక్షేత్రమున జ్ఞానబోధాంకురం

బుల సృష్టించువాడగుట బ్రహ్మవంటివాడు, వానిని పోషించు వాడగుట విష్ణువంటివాడు వానినితనయందు లయింపజేసుకొ నువాడగుట శివునివంటివాడును త్రిమూర్తులవలె మూడుకా ర్యములు జేయుతానొక్కడే సమర్థుడగుటచేతను, అజ్ఞానహర ణముగావించిన జన్మరాహిత్యము గలుగుటయును, త్రిమూర్తు లకు దయవచ్చిన వారివారిలోకములే యొసంగువారుమాత్ర మే యగుటచేతను వారికన్న గురుడేశ్రేష్ఠుడగుట మహేశ్వరు డగుచున్నాడు. బ్రహ్మవిద్ బ్రహ్మైవ భవతి యను న్యాయా నుసారము గురుడే బ్రహ్మమగుట అది ప్రకృతికి పరమగుట గురుడే పరబ్రహ్మమగుచున్నాడు. శిష్యునికి నీబ్రహ్మజ్ఞానమును పదేశించు నాగురుమూర్తికి నమస్కరమని తాత్పర్యము.

పురాణస్థ బ్రహ్మవిష్ణుమహేశ్వరులు ప్రపంచసృష్టి స్థితిలయము లొనర్చువారేయగుటయు, గురువు యీప్రపంచ మునువిూరి నిష్ప్రపంచమున జేర్చువాడగుటచేతను వీరికన్న నతడేశ్రేష్ఠుడని తెలుపుచున్నది. ఇతనికింతటి శ్రేష్ఠత్వ మె నంగుటకుగల కారణము లిదివరలో నాలకించియున్నాము. అజ్ఞానహరణమే ముక్తియనియు నట్టిదానికి దారిజూపువాడ గుట గురువనియు నతనికి పేరుగదా. అత డేయజ్ఞానమును బోనడచుకో మన మేయజ్ఞానముచే నావరింపబడియుంటిమో

ఆయజ్ఞానము బోగొట్టుకొనుటకు మార్గమేదియో తెలియప్రయత్నించెదముగాక.

శ్రీఆదిశంకరులు వేదశాస్త్రపరిజ్ఞాతమై బ్రహ్మానంద వారాశినిచొక్కిలి వివిధదేశసంచారముగావించి బౌద్ధాదిమతముల జయించి అద్వైతమతస్థాపన గావించుచు, తమపురాతనాచారముల విడనాడజాలని వారలనుగూడ తనమతమునైపునకు ద్రిప్పుకొను యుక్తిబన్ని ప్రస్తుతము క్రైస్తవమతగురువులు మాలక్రైస్తవుల మాదిగక్రైస్తవుల కమ్మక్రైస్తవుల, బలిజక్రైస్తవుల రెడ్డిక్రైస్తవుల గల్పించునట్లు వారివారి యాచారాదుల నంగీకరించినట్లు స్మార్త గాణాపత్య శాక్తేయాది వివిధమతము లద్వైతమతములని యంగీకరించుచుషణ్మతస్థాపకుండని బిరుదుగాంచి వారివారియాచారములకనుకూలపడునట్లు వారివారి కర్మల కనుకూలపడునట్లు ప్రస్థానత్రయమును లిఖించి నిర్మలాంతఃకరణగలవారికొఱకు వివేకచూడామణి అపరోక్షానుభూతి యద్వైతానుభూతి మొదలగు గ్రంథముల వ్రాసియున్నాడు. నిజానుభవము ననేకస్తోత్రముల మూలమున వ్యక్తీకరించియున్నాడు. వానియన్నిటికన్న మిన్నయై సదంశంబుల సులభముగా బోధించునదియై శ్రీదక్షిణామూర్తిస్తోత్రము వెలుంగుచున్నది. అందు లోకమజ్ఞానముచే నెట్లుకప్పబడియున్నదో దానిని బోగొట్టుగురు డెట్టివాఁడో నిజాంశమే

మో వివరించియున్నాడు. వానిని మనశక్తికొలది పరిశీలింతము. ఇందలిశ్లోకములకూర్పు గురుపరంపరగా వ్రాయబడినవి.

అజ్ఞానమననేమి? సత్యమును సత్యముగా అసత్యమును అసత్యముగా తెలియజాలకుండు వృత్తి జ్ఞానమునకు పేరు. మనమేయజ్ఞానకార్య మొనరించుచున్నాము? సత్యమునుసత్యముగా దెలుసుకొనుట లేదా? ఈప్రపంచమును ప్రపంచమని దెలుసుకొనుచున్నాము. మనభావమున కందని చూపులకందని దేవుడు ఉన్నాడోలేడో యాతనిని తెలుసుకొను నుపాయము లేదుగాన తెలియమానితిమి. మనము తెలుసుకొనునంత వరకు నజ్ఞానమనియనుటకు వీలేదియని తోచుచున్నది. అందును మరియొకడు నీకనుపాపలు నిలువుగానున్నయడల కాకున్న నడ్డముగానున్న యడల యీప్రపంచము నీకింకొక విధముగా గాన్పించదా? నీకుకనులు పసిరికలయిన పచ్చగా గాన్పించదా? నీకు పుట్టువుతోడనే కనులు పచ్చనివైన నీకీజగత్తు పచ్చగా గాన్పించును. ఇంకొకని కనులు నల్లనివైన వానికీజగత్తు నల్లగా గాన్పించునే అట్టియెడ ఎవరికివారికియీయాయా భేదములుగాగాన్పించు నీజగత్తుయొక్క నిజరూపమేమి. కొందరిది మాయాజగత్తందురు. మాయయన లేనిది. ఏదిలేదో యదిమాయ. ఈజగత్తసలే లేదందురు. లేనిజగత్తు నున్నట్లుగా జూచుటయే యజ్ఞానమందురు. నిజమని భావించుటే యజ్ఞానమం

దురు. ఒకవస్తువును నింకొకవస్తువుగా భావించుటే యజ్ఞానమందురు. అట్లేమనమందరము భావించుచున్నామట. నల్లకోటుకు బిరుసెక్కినది యన నల్లకోటుదొడిగిన మనుష్యుడు నన్నుదూషించెదవా నీకెక్కినది పొగరని పోరాడవచ్చును. అతడు తానుగాని నల్లకోటును తానుగా భావించుకొనుచున్నాడు. ఇట్లాతని యజ్ఞానమే యట్లొనర్చినది. అదిరెటుకవస్తువను నింకొకవస్తువుగా భావించునట్లు జేయుచున్నది. అట్లుగాక పలుకున సరిగా నుచ్చరింపజేయుచు నింకొక విధముగా భావించుకొనునట్లు జేయుట అజ్ఞానమేగాక యింకేమి. ఈయజ్ఞానముయొక్క రూపమేదియన దోచుటలేదు. భ్రమదీనిరూపమో. రెండొకటియే. విచారించిన లేకపోవుచున్నవి. విచారింపకున్న నున్నవి. ఇట్టిదగుట యిదిమిథ్యాపదార్థము. మాయగానున్నది. మాయయన్న నింతకన్న నింకేమియుండును. ఈమాయాయజ్ఞానకార్య మెంతటిశక్తిగలదో విచారింతము. ఇదిబోవుటకు మార్గము గురుబోధయే. అట్టిగురువు వందనీయుడు.

శ్లో॥ దేహంప్రాణమపీన్ద్రియాణ్యపిచలాంబుద్ధించశూన్యంవిదుః
స్త్రీబాలాంధజడోపమాస్త్వహమితిభ్రాంతాభృశంవాదినః
మాయాశక్తివిలాసకల్పితమహావ్యామోహసంహారిణే
తస్మైశ్రీగురుమూర్తయేనమయిదంశ్రీదక్షిణామూర్తయే॥

National Library,
Calcutta-27.
3173 dt 14.12.57
Rs 11/-

టీ॥ భృశం=మిక్కిలి

భ్రాంతా=భ్రమించినవారలగు

స్త్రీబాలాంధజడోపమాః=స్త్రీలతోను బాలురతోను అంధులతోను మూఢులతోను సరిపోలువారును

వాదినః=తర్కించువారును

అహంఇతి=నేనుఅని-నేననిచెప్పుటకుతగినది

దేహం=దేహము

ప్రాణమపి=ప్రాణమును

ఇంద్రియాణ్యపి=ఇంద్రియములును

చలాంబుద్ధించ=చలించుబుద్ధియునుమఱియుమనస్సును

శూన్యం=శూన్యమును అనగా ఏమియు లేకుండుటను అనగా ఏమియు లేదను అనుభవమును

విదుః=తెలుసుకొనిరి-తామనిభావించెదరు

మాయాశక్తివిలాసకల్పిత=మాయయొక్క లేక భ్రమయొక్క సామర్థ్యముచేత వినోదముగా కల్పింపబడిన

వ్యామోహసంహారిణే=ఈగొప్పభ్రమను పొరబాటును పోగొట్టునట్టి

తస్మై=అట్టి

శ్రీదక్షిణామూర్తయే=మంగళకరమైనట్టియు, దక్షిణమున కభిముఖమగు అనగా అనృతజడదుఃఖమువకు అభిముఖమగు సచ్చిదానందరూపముకొరకు

శ్రీగురుమూర్తయే=జ్ఞానయుక్తుడైన అజ్ఞానాంధకారమును బోగొట్టునట్టిరూపధారి యగువానికి

నమయిదం=ఈనమస్కారము

తా॥ శ్రీబాలాంధ జడులతో సరిపోలుజ్ఞానముగలవారును, (వారును) వాదప్రతివాద సిద్ధాంతరాద్ధాంతముల తర్కించువారును, తామనగా క్రమమున దేహమనియు, ప్రాణమనియు, ఇంద్రియంబులనియు, చలనాత్మకమగు మనోబుద్ధులేయనియు, సుషుప్తియందేమియు తెలియకుండుటేయను పదార్థమనియు తలంచుచున్నారు. ఈపొరబాటుమాయయే విలాసముగా కల్పించెను. వీరందరు మాయచే నావరింపబడినవారలే. ఇట్టిమాయను నాశనముచేసి-సేవన-ఫలానాయని తెలుపగల సచ్చిదానంద స్వరూపుడగు బ్రహ్మజ్ఞానియగు గురువునకు నమస్కరించుచున్నాను.

విశేషార్థము=శ్రీబాలాంధజడులుగాని తత్సములుగాని మఱియు శూన్యవాదులును క్రమమున పంచకోశాభిమానులై యుందురనియును, ఆభావముభ్రమయనియు భావముప్రపంచవిషయము లేక అధోకుండలికి దక్షిణాయనమనియును, తద్వైలితిరిక్తము తదభిముఖమనియు, ప్రపంచమనృత జడదుఃఖమయినది. తదభిముఖము సచ్చిదానంద స్వరూపమనియు తెలియునది.

ఒకవస్తువునుజూచి యింకొకటిగా భావించుట యజ్ఞానముచేతనే. పామును త్రాడను కొనుటయు, త్రాడును పామను కొనుటయు భ్రమయే. అజ్ఞానమే. ఈభ్రమ అన్యమును తథ్యముగా భావించునట్లు జేయుటయేగాక తననుగూడ మరచిపోవునట్లు జేయుచున్నది. తానులక్షాధికారియైనట్లు రాజైనట్లు కోరునట్లుజేసి సకల సౌఖ్యములందినట్లుజేసి యానందింపజేయుచున్నది. అట్లెదుఃఖింపజేయును. సర్వకాలసర్వావస్థలయందు తనను తనముగా పలుకుచుండినను అన్యముగా భావించునట్లు చేయుచున్నది. ప్రతిజీవరాశియందలి ప్రతివ్యక్తియు నట్లెభ్రమావృతమునబడి సంచరించుచున్నది. ఏలాగుననో విచారింతము.

ప్రతివాడును 'నా' యని పలుకుచు నేయున్నాడు. దీని భావమును సరిగా పొందుచున్నారేమో విచారింతము. స్త్రీలు తామీదేహమేయని భావించి దేహాభిమానములతో సంచరించుచున్నారు. పురుషులయందు కొందఱును దేహమే తామని తలంచుచున్నారు. దేహమునకు పుట్టినయైన తమకే యైనదనియు, తమదేహ మొరులకంటబడిన తామేగాన్పించితి మనియు దలంచి వివిధావస్థలలో జిక్కుచున్నారు. నా దేహము నా దేహమని యనుచునేయున్నారు. నాబట్టకు పుట్టియయ్యెనన్నప్పుడు తానువేఱై బట్టవేఱై బట్టకే పుట్టినయై

తనకు గానియట్లు నా దేహమునకు మట్టియయ్యెనన్నప్పుడు తాను వేరై దేహము వేరై దేహమునకే మట్టియైనట్లు తనకు గానట్లు స్పష్టపడుచుండ నిట్టినిజభావ మందక దేహమే తాను గా భావించుట అజ్ఞానమేగదా? నాబట్ట మెలి వేసుకొనుచున్న దన్నట్లు నాయొడలు మెలివేసుకొని పోవుచున్నదని పలుకుచు మెలివేసుకొనుచున్నది తానేనని భావించుట అజ్ఞానమేగదా. దేహముగానితనను దేహముగా తలంచుట అజ్ఞానమేగదా?

ఈవిధముగానే కొందఱు పురుషులును బాలురును దేహాభిమానము బొందక దేహమందలక్ష్యముంచి ప్రాణమే తాముగా యభిమానించెదరు. ప్రాణములాడని దేహమును శవముగానెంచుటచేతను మృతుడయ్యెనని యనుటచేతను తా ననగా ప్రాణమేయని భావించెదరు. ఆకస్మికముగా వాయువు యుక్కిరి బిక్కిరైన తాము చచ్చెదమని వలంచెదరు. దుఃఖించెదరు. ఆవాయువును దెలుసుకొనుచున్న నా ప్రాణమనియనుచున్న తాను వేరని భావించరు.

అంధులు కన్నులు లేనిచో జగమే లేదు, బ్రతికియుండిన లేనట్లెయని విలపించెదరు. వానియందభిమానమే వారినట్లు చేయుచున్నది. కొందరుపురుషులు యింద్రియములు పుష్టిగా నుండువరకే తమయునికియనియు యపేక్షించిన తాముకే

ణించినట్లియని వానియందభిమానముగలిగి యుందురు. నా యింద్రియములనినట్లు నాకలము పెనసలని వాడునట్లు పలుకు చున్నానని భావింపకుండుట అజ్ఞానముగాక వేఱేమున్నది.

ఇంకను విచారించినవారును, ఉన్మాదులును, మనసు పోయిన పోకలనెల్ల పోవుచు అహంకరించున దది, నేననువది యది, సర్వవ్యవహారకర్తయది శేనే యదియని భావించుచు సంచరించెదరు. నామనసు, నామనసు పిచ్చిపిచ్చిగా నున్నదను పలుకులను నాఉంగరము నారుమాలనునట్లే యందుమే నేను వేఱేయగునట్లు పలుకుచున్నానేయని విచారించి నిజమరయకుండుట యజ్ఞానమేగాక జ్ఞానమగునా.

విచారించెడువారు నేననునది మనోతీతము. ఈమనస్సు జాగరస్వప్నములందు కలదు. సుషుప్తియం దేమియును లేదు. మనోగ్రమం దేమియు లేదు. కాన ఆ యేమియు లేకుండు టే శూన్యమే నేనని భావించుచుండెదరు. అది శూన్యమనియు, ఈప్రపంచములు మనోబుద్ధ్యాదులన్నియు లేవనియు తాను శూన్యమైనట్లెరుంగుచున్నాడు. తానుండి యెరుగుచున్నాడా. లేక యెరుగుచున్నాడా. నిన్నయొక కార్యమొనరించితిమి. ఆస్ఫురణ యీదినమునగలదు. ఆకార్యమును నిన్న తానుండుట చేత నేను తనకు స్ఫురణగలిగెనా లేకుండిన గలిగెనా? ఉండుటచేతనే ఈజగములు దేహాదులు లేవనుస్ఫురణ నీవుండుట

చేతనే ఆశూన్యావస్థయందు నీకు తోచినవగుట నీవాశూన్య మేగాక దానినెరుంగువాడవై యున్నావు.

అట్టివాడయ్యు శూన్యమునే నేనుగా గుర్తించుట యజ్ఞానము. భ్రమ. ఇదంతయు విచిత్రముగా మాయగా నున్నది. లోకమంతయు తామనగా దేహమని యింద్రియ ములని ప్రాణమని బుద్ధియని మనస్సని శూన్యమని భావించు చున్నారు. తానుతానని పలుకుచునేయున్నారు. నిజమెఱుం గరు. అజ్ఞానమందున్నారు. తమ్ముతాముగా దెలుసుకొనుట జ్ఞానము. అట్టిజ్ఞానమున కాటంకమై మాయ అజ్ఞానము ప్రతి వారిని త్రిప్పులుబెట్టుచున్నది.

శ్లో॥ బాల్యాదిష్వపి జాగ్రదాదిషుతథా సర్వాస్వవస్థాస్వపీ
వ్యావృత్తాస్వనువర్తమాన మహమిత్యన్తః స్ఫురంతంసదా
స్వాత్మానంప్రకటీకరోతిభజతాం యోభద్రయాముద్రయా
తస్మైశ్రీగురుమూర్తయేనమయిదంశ్రీదక్షిణామూర్తయే॥

టీ॥ భజతాం=సేవించువారలకు
సదా=ఎల్లప్పుడు
అహమితి=నేను అని
అంతః=(దేహప్రాణేంద్రియబుద్ధించ శూన్యములకు) అంతరమునందు
స్ఫురంతం=స్ఫురించియున్నటువంటి

వ్యావృత్తాసు=పరస్పర భిన్నములైన
బాల్యాదిషు=బాల్యము మొదలైన
జాగ్రదాదిషు=జాగ్రత మొదలైన
తథా=అలాగైన
సర్వాసు=సమస్తములైన
అవస్థాస్వపి=అవస్థలందు
అనువర్తమానమ్=అనువర్తించుచున్నటువంటి
స్వాత్మానమ్=తమ ఆత్మను (తమను)
భద్రయా=భద్రమైన పొరపాటులేని
ముద్రయా=గుర్తుచేత, సంజ్ఞ చేత
యః=ఎవడు
ప్రకటీకరోతి=ప్రకటించుచున్నాడో
తస్మై=అట్టి
శ్రీగురుమూర్తయే=శ్రీగురుమూర్తియగు
శ్రీదక్షిణామూర్తయే=సచ్చిదానందస్వరూపునికి
నమయిదం=ఈనమస్కారము.

తా॥ దేహప్రాణేంద్రియ బుద్ధించ శూన్యముల యంతరమందు నేను నేను అని తోచుచున్నదియును, పరస్పరభిన్నములయిన బాల్యకౌమార యౌవనవార్ధక్యములందు, జాగరస్వప్నసుషుప్త్యాది యవస్థలయందును మార్పుచెందక ఉన్నటు

వంటివిన్ని తనయొక్క నిజస్థితిని నిజరూపమును భద్రమైన సంజ్ఞచేత గురుమూర్తి ప్రకటించును. అట్టివానికి నమస్కరించుచున్నానని తాత్పర్యము.

వి. అ॥ సర్వకాల సర్వావస్థలయందు దాయూకాలముల యందు దాయూయవస్థలు మారుచున్నను ఆత్మనిత్యముగా ప్రకాశించుచున్నదనియును, అవస్థాత్రయసాక్షిత్వజ్ఞానమును గలిగించుట, అపరోక్షముగా తానను దానిని తెలియుట కొరకు సంజ్ఞ తెలుపుట.

నా దేహము, నా ప్రాణము, నా యింద్రియములు, నా మనస్సు. అది శూన్యము ప్రపంచాదులు లేవు అని నీవు తెలుసు కొనుచున్నావు. అది బల్ల ఇది యిల్లు అది ముల్లు యిది రెల్లు అని నీవు వేరై యెట్లెఱుంగుచున్నావో ఆలాగుననే అది దేహము, ఇది ప్రాణము, అది మనస్సు, ఇది యింద్రియము, అన్నీ నీవు వేరై యుండి యెఱుంగుచున్నావు. వీనినన్నిటిని తెలుసుకొనుచున్న నీవు యివిగాక వీనియందుండి తెలుసు కొనుచున్నావు. బాల్యమందెట్లు తెలుసుకొనుచుంటివో కౌమార యవ్వన వార్థక్యములయందును నట్లె గ్రహించు చున్నావు. ఈయవస్థలు మారుచున్నను నీవు మారుట లేదు. చిన్నతనమునుండి ముసలితనమువర కాయా యింద్రియములు మారుచున్నట్లు, బలవంతమగుచున్నట్లు, క్షీణించుచున్నట్లు

గ్రహించుచున్నావు. నేను నేననుచు వీనిని గ్రహించుచునీవో అలాగేయున్నావు. అందుమార్పులులేవు. బాలుఁడు, స్త్రీ, అంధుఁడు, జడుఁడు, తార్కికుఁడు, జ్ఞాని, యొకరీతినే యనుచున్నారు. జాగరస్వప్నములయందు నేను నేను అనునది యాలాగుననేయున్నది. ఆయాయవస్థలను దెలుసుకొనుచునే యున్నది. సుషుప్త్యవస్థయందును నీప్రపంచములు లేవు. ఈ ప్రపంచ ద్వంద్వావస్థలు లేవని గ్రహించుచున్నది. దేహము గాదుకాన స్త్రీపురుష నపుంసలింగభేదములు లేనిది, జాతి వర్ణాశ్రమధర్మములు లేనిది, పొడుగు పొట్టి లావు సన్నము మొదలగు వికారములు లేనిది, తెలుపు నలుపు మొదలగు వర్ణములు లేనిది, జననమరణములు లేనిది, అదిప్రాణముకాదుగాన ఆకలిదప్పులు మొదలగు ప్రాణధర్మములు లేనిది, ఇంద్రియాదులు కాదుగాన ఆయాపనులుజేయుట విషయములు గ్రహించుట మొదలగు తద్ధర్మములు లేనిది, మనోబుద్ధులుకాదుకాన చింతించుట, దుఃఖించుట, సంకల్పించుట మొదలగు గుణములు లేనిది, అహంకార మమకారములు లేనిది, శూన్యమును దెలుసుకొనునదిగావున తానుండునది ఇవన్నియు మారుచుండినను తానుమారక యుండుట సత్యమైనది దేహాదులొకప్పుడుండి యుండకపోవునవి యగును స్వయంప్రకాశములుగావు తానెల్లప్పుడు తోచుచుండుట స్వయంప్రకాశము

చిత్తు. విషయాది యనుభవములు మనంబుండిన నుండినవగుట లేకుండిన లేకపోవునవియగుట హాయిగానున్నానను యనుభవ ముండుట ప్రపంచములు లేకున్న తానుండుట తానుప్రపంచా తీతమనియు, ఆనందరూపమనియు, తెలియబడుచున్నది. నామరూపక్రియలు ప్రపంచములోనివి. ప్రపంచవ్యతిరిక్తుడగు తనకవి లేవు. తనకు రూపము లేదు, గుణము లేదు. వాసన లేదు. అంతు లేదు. తనరూపమనంతము. జీవరాసులన్నిటియందున స్ఫురించుచున్న 'నా' అనుదాని యనుభవరూపమింతియే ప్రపంచాతిరిక్తము అనంతము, శబ్దరహితము, విషయరహిత ము, అది సచ్చిదానందము. ఈమనోబుద్ధ్యాదులు దానిని క్రమ్ముకొనియున్నట్లు తోచుచున్నవి.

సుషుప్త్యనుభవము దేనివలన తెలుసుకొనుచున్నావు? తెలివివలన మనోబుద్ధ్యాదు లప్పుడున్నవా. లేవు. సుషుప్త్య నుభవ మీకవస్తువయే యుగుట, తెలివివలన తెలుసుకొనినా మనుట. ఆ తెలివియే నీవని తెలుసుకొనినాము. ఆ తెలివి సచ్చిదానందమైనది. ఒకవస్తువు మరచిపోయినప్పుడు మనస్సే కాగ్రముగ నాలోచించుచును వస్తువనుగ్రహించును. ఆగ్ర హించునది తెలివివలన దానిసాయము వలన మనస్సు సకల వ్యాపారములు జేయుచున్నది. సకలావస్థలు మారిననదియేక రీతిగానున్నది. దానిస్వరూపమేది? రూపముప్రపంచములో

నిది. అది ప్రపంచాతీతము. ప్రపంచాతీతమయిన దాని నిది వరలో బ్రహ్మానందమే స్వరూపముగా గలదని చెప్పియున్నాము. మనస్సావస్థవుసామీప్యము న కేగునప్పుడు ప్రపంచము తోచకుండుట, బాధ తోచకుండుట, తుదకు దేహాదులే తోచకుండుటయు,గమనించినవీనికతీతమైన విశేషమర్థానికి కలదని తేలుచున్నది. మనోగ్రమసీమకది గోచరమనవచ్చును. అప్పుడు మనస్సు చాంచల్యరహితముగ శాంతముగనున్నది. అప్పుడు దానిని స్వచ్ఛమైనదనవచ్చును. అట్టిసత్వగుణ సంబంధియగు మనస్సునకది గోచరముకానచ్చును. మహాబాధగానున్నప్పుడు మనస్సైకాగ్రమగును. శాంతమగును. అచంచలమగును. లేదనవచ్చును. ప్రపంచములు దోచుటలేదు. దేహాదులు తోచుటలేదు. ఈమహాబాధ తెలియుటలేదు. హాయిగానున్నది. ఆయనుభవమేది? అదియే యనిర్వచనీయానందము. నీకనేకసార్లది యనుభవము. ఏకాగ్రచిత్తతతో దానిని లక్షించుము. అది యనంతమైనది. మనస్సునకు ప్రపంచమున కతీతమయినది. నీవని తేలినది. ఇదియే యేసాధనలేని బోధ. అనుభవమును గుర్తించుట సాధనకానేరదు. మనసు లేనియనుభవమే యమనస్కము. సత్యమన తత్త్వము.

శ్లో॥ యస్యైవస్ఫురణం సదాత్మకమసత్కల్పార్థగం భాసతే
సాక్షాత్ తత్త్వమసీతి వేదవచసా యోబోధయత్యాశ్రితా

యత్సాక్షాత్కరణాద్భవేన్నపునరావృత్తిర్భవాంభోనిధౌ
తస్మైశ్రీగురుమూర్తయేనమయిదం శ్రీదక్షిణామూర్తయే॥

టీ॥ యస్యైవ=ఎవనియొక్క ఏ

సదాత్మకం=సద్రూపమైన

స్ఫురణమేవ=ప్రకాశమే

అసత్కల్పార్థకంభాసతే=అసత్కల్ప=మిథ్యాకల్పితమైన

అర్థగం=వినాశియగు వానిని పొందినదిగా

భాసతే=ప్రకాశించుచున్నదో

ఆశ్రితాన్=ఆశ్రయించినవారలకు

తత్త్వమసీతి=అదినీవగుదువు అను

వేదవచసా=వేదవాక్యముచేత

సాక్షాత్=ప్రత్యక్షముగా

యః=ఎవడు

బోధయతి=బోధించుచున్నాడో

యస్సాక్షాత్కరణాత్ = ఏసాక్షాత్కారము వలన
అనగా ఆబోధ తెలియుటవలన గలిగిన బ్రహ్మమే
నేనను వృత్తిరహిత స్వానుభవముచేత

భవాంభోనిధౌ=సంసారసాగరమునందు (అనగా సం
సార సాగరమున క్రీ(భ్రాంతి)

అపునరావృత్తి=తిరిగి రాకుండుట

- భవేత్=అగునో
తస్మై=అట్టి (బోధనొసంగిన)
శ్రీగురుమూర్తయే=శ్రీగురుమూర్తియగు
శ్రీదక్షిణామూర్తయే=సచ్చిదానంద స్వరూపునికి
నమయిదం= ఈనమస్కారము.

సచ్చిదానందస్వరూపుడగు గురుతరపదార్థమగు గురువుయొక్క సద్రూపమై ప్రకాశమిామిధ్యాకల్పితమైన నాశనమగు నీప్రపంచముతోగూడి ప్రకాశించుచుండినదిగా తోచుచున్నదనియు, అగురుమూర్తి ఆశ్రయించిన శిష్యులకు నిరాకార నిరంజన నిర్గుణాఖండ పరిపూర్ణ సర్వవ్యాపకాచల నిష్కళంక పదార్థము సర్వసాక్షియగునది సమిష్టి జీవోపాధి కాధిష్టానమై తన్యమగు పరమాత్మతత్ పదలక్ష్యార్థమనియును, పంచ కోశవ్యతిరిక్తమై శ్రీ బాలాంధజడోపమ వాదినులు భ్రమచే భావించునట్లుగాక స్వాత్మానమై వ్యష్టిజీవోపాధికాధిష్టానమగు ప్రత్యగాత్మత్వం పదలక్ష్యార్థమనియు అది నీవనియు ప్రత్యక్షముగా గురువు బోధించుచున్నాడు. అబోధ తెలియుటవలన నీకున్న భ్రాంతులు వదలుటచేతను స్వానుభవము (బ్రహ్మానుభవము) కలుగుట చేతను నీవు ముక్తుడవగుచున్నావు. సంసారభ్రాంతి (ప్రపంచ భ్రాంతి) యందు నీవు చిక్కుటలేదు. ముక్తుడవని తాత్పర్యము.

వి. అ= వ్యష్టిరూపణ సమిష్టిభావవ యదృశ్యంతవ్న శ్యమను సూచించుట అనృతజడ దుఃఖములను సచ్చిదానందముల విభజనము ముక్తత లక్షణము.

జాగ్రదాది యవస్థలు మాఱుచుండిన నీవుమాఱుట లేదు. ఆనీ రూపము అఖండమైనది. నీకు గుణములేదు. కళంకములేదు. అంతులేకయున్నావు. ప్రతిజీవరాశి సుషుప్త్యనుభవ మింతియే ప్రతి జీవరాశి యందాత్మ రూపమింతియే మఠమునందును ఘటమునందును నందునున్న యాకాశమొక్కటియే. ప్రతియింటియందున్న యాకాశ మొక్కటియే ప్రతియింటిముందు వెనుకల ఖాళీ ఖాళీ యని వేఱు వేఱుగా ఖండ ఖండముగా మనము బలుకు చుండినను ఖాళీయొక్కటి ప్రత్యగాకాశములకు పరమాకాశమునకు భేధమేలేదు. ఆలాగుననే ప్రతిజీవముయొక్కయాత్మ ప్రత్యేకింపబడిన ఆత్మలుగా ప్రత్యగాత్మలుగానుండినను పరమాత్మయొక్కటె ఆకాశమున ఖండములుండుటకువీలా! ఆలాగె యాత్మయందీఖండములు నానాత్వములుండుటకు తావేది. పిపీలికాది బ్రహ్మపర్యంతము సకలజీవరాసుల 'నేను' అనుభావన యీయాత్మనె అదియేకమయియున్నది. అదినీవు. నీవీప్రపంచమంతటను నున్నావు. ఈప్రపంచములు లేకున్న నీవున్నావు అఖండములో నఖండములుండును కానినీలోనె యీప్రపంచ

ములున్నవి. కాన నీవా ప్రపంచాతీతమగు సచ్చిదానంద రూపమగు గురుస్వరూపమవై యున్నావు. సద్రూపమైన నీ ప్రకాశ మీ ప్రపంచమునుగూడి ప్రకాశించుచున్నది. నాశనమగు మిథ్యాకల్పితమగు నీ జగత్తు ఆప్రకాశము వలననే ప్రకాశించుచున్నది. వీనికి స్వప్రకాశమేది. అగ్నిలో హితోష్ణ ప్రకాశసమన్వితంబై తానెట్లు ప్రకాశించుచు తదితర పదార్థముల వెలిగించుచున్నదో యాలాగున నీవుసచ్చిదానంద రూపుడవై అనృతజడదుఃఖాత్మకమగు యీ జగత్తునుప్రకాశింప జేయుచున్నావు,

"నేను దేహమునని" భ్రమించుటచేత దేహవాసనలు తద్బంధు ప్రేమమమకారాదులు కామక్రోధాదులు నీకు గల్గినవి. తత్సంబంధమగు సంకల్పములతో పాటే ప్రపంచవ్యవహారములు నీకుజుట్టుకొనినవి. నేను దేహముగానని నీవు నిజపదార్థానుభవమునను నీకయ్యది తోచుటలేదు. మనస్సు తలంచిననుండునవి తలంచకుండిన లేనివి యగు యీ విచిత్ర ప్రపంచము- జాగ్రదాదియవస్థలందు మారిపోవుచు రెయొక యవస్థకొక్కటి యసత్యమగుచు తోచుచు బోవుచునుండే విచిత్రప్రపంచము మిథ్యాకల్పితం బని తెలియుచున్నది. ఇంద్రియముల పరిమాణాదుల మూలమున వివిధముగా తోచు నీదృశ్యము నెట్లునిజమని దీనివాస్తవరూపమిదియే యని

విశ్వసింపవచ్చును? ఇట్టియసత్యప్రపంచ సంబంధములగు యీ దేహాభిమానము వదలిన నీవు సచ్చిదానంద స్వరూపుడవై వెలుంగునీకుపుట్టుక యెక్కడ, నీకుచావెక్కడ. అవినీవని భ్రాంతిపడుడీఁపుట్టెదట చచ్చెదనని భ్రాంతిపడితివి వెల్తురును చీకటి మునపగలదా? ప్రపంచాతీతుడవైన నీకు ప్రపంచమునకువచ్చి భ్రాంతి పడి మరల పుట్టుట యెట్లో యోచింపుము, నీ స్వస్వరూపమును ననుభవములోనికి దెచ్చుకొనుము.

౨.అ=మొదటిశ్లోకము మాయచేనెట్లు మానవులు పరిభ్రమింపబడు చున్నారో సూచించుచు పాఠకులకాత్మావలోకనమందాసక్తిగలిగించునట్లుబోధించుచున్నది. దానివిబోధించునది గురువని తెలిసినది. రెండవశ్లోకము ఆత్మ నిరూపణ సేయుచు ననాత్మాత్మలవేఱుపరచి ఆత్మావలోకనకొకమార్గము నన్వేషింపజేయుచుగురుశిష్యవర్తమానములతోనలరునుమూడవశ్లోకముఅనాత్మసంబంధములగు నీదేహాదులయందలి లక్ష్యమును విడనాడి నిజమగు ఆత్మభావమును పొందితత్త్వమసీతివాక్యమున సమరసైక్యబుద్ధినిగలిగి గురుశిష్యభావములను వదలిన నాగురుతరపదార్థమే తాననియు తనసద్రూపమైన ప్రకాశమువలననే యీమిథ్యాప్రపంచము కల్పింపబడినదనియు ఖేలనవార్తామాత్రముగ తనకు పునరావృత్తి లేదనియు

బలుకుచు తానేయైన గురుమూర్తికి తానే నమస్కరించు
కొనుచ బేధజ్ఞానమును సూచించెను.

ఇకసచ్చిదానందా నృతజడ దుఃఖాత్మకములగు ఆత్మా
నాత్మల సంబంధము బోధింపబడు చున్నది.

శ్లో॥ రాహుగ్రస్తదివాక రేందుసదృశో మాయాసమాచ్ఛాదనా
త్సన్మాత్రః కరణోప సంహారణతో యోఽభూత్సుషుప్తః
పుమాన్।
ప్రాగస్వాప్సమితి ప్రబోధసమయే యఃప్రత్యభిజ్ఞాయతే।
తస్మైశ్రీగురుమూర్తయేనమయిదం శ్రీదక్షిణామూర్తయే॥

టీ॥ రాహుగ్రస్త=రాహువుచే గ్రసింపబడిన
దివాక రేందుసదృశోమ్=సూర్యచంద్రులమాదిరిగా
మాయాసమాచ్ఛాదనాత్ =మాయచేత కప్పబడి
అనగా అజ్ఞానావరణమందు తెలియబడక
సన్మాత్రః=సత్తుమాత్రస్వరూపుడై – తాను మాత్ర మీస్వ
ప్రకాశ స్వరూపుడై
యఃపుమాన్=ఏ పురుషుడు-సచ్చిదానంద స్వరూపు
డగు ఆత్మ-
కరణోపసంహారణతః=ఇంద్రియముల యుప సంహా
రణమువలన
సుషుప్తః=నిదురించిన వాడు

అభూత్=అయ్యెనో-అనగా నిదురించెనని చెప్పుటక
మార్గమయ్యెనో

ప్రబోధసమయే=మేలుకొనుసమయమందు

యః=ఎవడు

ప్రాక్=మున్ను

అస్వాప్సమ్=నిదురించితిని

ఇతి=అని

ప్రత్యభిజ్ఞాయతే=గుర్తుచేత తెలియబడుచున్నాడో

తస్మై=అట్టి

శ్రీగురుమూర్తయే=శ్రీగురుమూర్తియగు

శ్రీదక్షిణామూర్తయే=సచ్చిదానంద స్వరూపునికి

నమయిదం=ఈనమస్కారము

తా॥ గ్రహణముగల్గినప్పుడు సూర్యేందు బింబములు
గాన్పించకపోయినను వానియునికియెట్లుసత్యమో తాముప్రకా
శించుచు నీభూమియందలి పదార్థములను ప్రకాశింపజేయ
స్వప్రకాశ ముసంగకుండెనో ఆలాగుననే ఆత్మ యజ్ఞానావరణ
చేతక్రమ్మబడియుండుటచేత స్వప్రకాశమగు తాను మాత్రమే
ప్రకాశించుచు ననాత్మను ప్రకాశింపజేయకుండెను. అందు
చేత యింద్రియాదులు ప్రకాశింపజాలకుండెను. ఆస్థితినిదుర
యనువార్తకు తావలమయ్యెను. అయజ్ఞానావరణ తొలగుట

చేత ఇంద్రియాదులాత్మప్రకాశమున తమతమ కార్యములొన ర్చంపగలిగెను. దానినే మేలుకొనుటయనుట అనాత్మభ్రాంతి యుండుటచేత మున్ను నిద్రించితిని యిపుడు మేలుకొంటినని చెప్పుటయయ్యెను. తానునిద్రించినను మేలుకొన్నను స్వప్రకాశస్వరూపుడై యున్నాడు. ఇట్టిజ్ఞానముచేత గుర్తుచేత స్ఫురణచేత తెలియబడుచున్నయాసచ్చిదానంద స్వరూపుడగు ఆత్మస్వరూపుడగు గురుమూర్తికి తనకు తానే నమస్కారము గావించుకొనుచున్నాడు.

వి.అ=నిరాకారనిర్గుణసచ్చిదానందస్వరూపాత్మకును, అనృతజడదుఃఖాత్మకమగున నాత్మకును బోధించుటకు ప్రారంభించిసుషుప్తియందు ఆత్మస్వయం ప్రకాశమానుడని బోధించుట. ఇంద్రియాదులాత్మప్రకాశమున ప్రకాశించుననియు, అజ్ఞానావరణఆత్మను క్రమ్మిన వీనికా ప్రకాశము తగులనికారణమున నిద్రప్రకాశించుట లేదనియు బాహ్యమునకు గోచరమగువిషయమును ప్రస్తావింపబడినది. దీనివలన బుద్ధీంద్రియాదిసకల ప్రపంచమునకునాత్మకుమధ్య నజ్ఞానావరణయున్నదని స్పష్టీకరింపబడియె గ్రహణము సూర్యచంద్రుల క్రమ్మలేదనియు, కనుల కట్లుగాన్పించుననియు మనకెయడ్డము వచ్చుననియు నాలాగే అజ్ఞానావరణ ఆత్మనుగ్రమ్మలేదనియు ఇంద్రియాదులకు ప్రకాశింపకుండనడ్డమయ్యెననియు దెలియబడుచున్నది.

భూమిమీఁద సూర్యమండలము సంచారమార్గములకా లమున నప్పుడప్పుడు భూచ్ఛాయయు చంద్రమండలమును హిమ చండాంశుమండలంబులకును మనకును మధ్యదోఁచును. వానియ డ్డమువలన నా మండలములు కొలఁదిగా గాని పూర్తిగా గాని మనకు కాన్పించక పోవును వాని ప్రకాశము మనకు తగులదు. ఆ కారణమున నీ భూమియందుగల వస్తువులు స్వయం ప్రకాశ ములుగాన దున నా మండలముల కాంతియు దోఁచకుండుటవలన నిష్ప్రకాశింపవు. కాంతియుతములగు నా మండలములు ప్రకాశిస తంబై వెలుఁగుచుండినను మనకు గోచరముగాని కారణమున మన పురాణవార్తలవలన వానిని రాహుకేతువులు మ్రింగిరని యనుచున్నాము వానియునికి వేరైయున్నను, మనమనుకొను విధము వేరైయున్నది. అలాగుననే సర్వవ్యాపియై సచ్చిదా నందస్వరూపమైన యాత్మ స్వయంప్రకాశముగ వెలుఁగుచు న్నను ఆత్మజ్ఞానము లేని యప్పుడు- నేను- ఆత్మ మేలుకొనెను నిదురించెను అనియనుచున్నాము. ప్రపంచ వ్యవహారముల గ్రహించు తెలివికి జ్ఞానమనియు తద్వ్యతిరిక్తము నజ్ఞాన మనియు తలంతుము. నిదురించిన కాలమందు యింద్రియాదులు వ్యవహ రించుట లేదనియు జ్ఞానయుక్తముగ లేననియు, నందుచే నవి చేష్టలుడిగియుండెననియు జ్ఞానాతిరిక్తముగ నేదేని యొక యావరణ దానిని క్రమ్మెననియు నదియే యజ్ఞానమనియు

తలంపబడుచున్నది. అత్మస్వయంప్రకాశమగుటచేత నీయజ్ఞానమడ్డములేనియప్పుడు దానిప్రకాశమున నీ యింద్రియములు ప్రకాశించెననియు అజ్ఞాన మడ్డమగుటచేత ప్రకాశించుట లేదనియునందుము. రాహుకేతువులు సూర్యచంద్రులమ్రింగిరనువార్తవలె యీయజ్ఞానమాత్మను గ్రమ్ముకొనె ననియు దానిని విడుచుచుండునని వ్యవహరించు కొనుచున్నాము. ఇంద్రియాదులు ప్రకాశించుచున్నను లేకున్నను అజ్ఞానావరణ వీనికడ్డమువచ్చినను రాకుండినను నేను ఆత్మ గురుస్వరూపము సర్వదా ఏకరీతి స్వప్రకాశస్వరూపమై యఖండమైనిష్కళంకమై యసంగమై ప్రకాశించును.

ఆత్మప్రకాశమున ఇంద్రియాదులు ప్రకాశించుటయు నీ యింద్రియ ప్రకాశమునే జ్ఞానమని యనుటచేత ప్రకాశమునకు జ్ఞానమనునొకపారిభాషికమున్న దనియును ప్రకాశమన్న జ్ఞానమన్న నొకటియేయనియు తెలియబడుచున్నది.

అజ్ఞానము బుద్ధీంద్రియాది ప్రపంచమునకును స్వయంప్రకాశ స్వరూపమగు జ్ఞానస్వరూపమగు నాత్మకును మధ్యగా నడ్డముగానుండుటచేత యింద్రియాదులు ప్రకాశించుటలేదని గ్రహించితిమి. ఆత్మస్వరూపమును యింద్రియ ప్రకాశమును గుర్తింపజాలినచో వీనిమధ్యదోచునజ్ఞానస్వరూపమునుగుర్తింప వచ్చును. ఇంద్రియాదులు ప్రపంచవిషయముల గ్రహింప

నసమర్థమగుచుండ మత్తుగానుండుయనుభవము సులభ గోచ
రము. మత్తుతోచిన యనంతరమే యింద్రియముల చేష్టలుడు
గును ప్రకాశరహితంబులగును. ఆత్మ స్ఫురణమాత్రస్వరూప
మున వెలుంగుచున్నది. ఇంద్రియాదులకు నాత్మకు మధ్య నీ
మత్తుదోచుట యింద్రియజ్ఞానశక్తి యుడుగుట, యట్టియవస్థ
అజ్ఞానమున కలుగునని భోధింపబడుట యీమత్తేయజ్ఞానస్వ
రూపమని తెలియబడు చున్నది. జ్ఞానవిషయమన్న ఈమత్తు
ను గూడ గ్రహించునది యా జ్ఞానమేననియు, దీని సాయ
ముననే యంతరింద్రియము మత్తును గ్రహించెననియును, ఈ
యింద్రియాదులు లేనప్పుడిపి లేవను స్ఫురణగలుగుటనాజ్ఞాన
ముయునికి సత్యమనియు గురుమూర్తి లేక ఆత్మసచ్చిదానంద
స్వరూపమనియు చిత్తనగా స్వప్రకాశము జ్ఞానమనియు లో
హితోష్ణప్రకాశము లెట్లగ్నికి లక్షణములో సత్యజ్ఞానా నంద
ములు ఆత్మకు లక్షణములనియు, స్వరూపమనియునాజ్ఞానమ
ఆత్మస్వరూపమనియు, అజ్ఞానము నాశ్రయించియే బుద్ధీంద్రి
యాదినమస్తము ప్రకాశించుననియు, తెలియబడుచున్నది.
మధ్య తోచిన నీ యజ్ఞానముయొక్క యునికిజ్ఞానమునం
యగును. ఇదికలుగుటకు వేఱాధారము తెలియబడుటలేదు
కాన యిది జ్ఞాన మందే తనకు తానే తోచి వ్యవహరించి
యుంచుచున్నది.

శ్లో॥ నానాచ్ఛిద్రఘటోదరస్థితమహా దీపప్రభాభాస్వరమ్।
జ్ఞానంయస్యతుచక్షురాదికరణద్వారా బహిస్స్పందతే।
జానామీతియమేవభాన్తమనుభాత్యేతత్ సమస్తంజగత్।
తస్మైశ్రీగురుమూర్తయే నమయిదంశ్రీదక్షిణామూర్తయే॥

టీ॥యస్యజ్ఞానమ్=ఏవని జ్ఞానము

చక్షురాది కరణద్వారా=నేత్రాది యింద్రియముల మార్గమున

నానాచ్ఛిద్రఘటోదరస్థిత మహాదీపప్రభా=నానాచ్ఛిద్ర=అనేక చిల్లులుగల

ఘటోదరస్థిత=కుండ (కడుపు) లోపలనుంచబడిన

మహాదీప ప్రభా=గొప్పదీపపుకాంతికరణి

భాస్వరమ్=ప్రకాశించుచున్నదో

బహిస్పందతే=వెలుపలకు ప్రసరించుచున్నదో

జానామీతి=సర్వమును- తెలుసుకొనుచున్నానని

భాంతమ్=ప్రకాశించుచున్న (తెలుసుకొనుచున్న)

యమేవ=ఏయాత్మనే (అజ్ఞానము గలవానినే అజ్ఞానస్వరూపునినే)

ఏతత్ సమస్తంజగత్=

ఏతత్ సమస్తం=ఈసమస్తమైన

జగత్=పుట్టినశించునదియగు ప్రపంచమంతయును

అనుభాతి=అనుసరించి ప్రకాశించుచున్నదో

తస్మై=అట్టి ఆత్మస్వరూపుడైన

శ్రీగురుమూర్తయే=శ్రీగురుమూర్తికి

శ్రీదక్షిణామూర్తయే=సచ్చిదానందస్వరూపునికి(తన కేననుట)

నమయిదం=(తానె) ఈ నమస్కారము

తా॥ అనేక రంధ్రములు గల కుండలోపల గొప్పదీపమునుంచిన అది తాను ప్రకాశించుచు నారంధ్రముల గుండా వెలుపలకు ప్రకాశించుచున్నది. అలాగుననే స్వయంప్రకాశ స్వరూపమగు ఆత్మతాను ప్రకాశించుచున్నది. ఆప్రకాశను లేక జ్ఞానము నేత్రాదియింద్రియములద్వారా బయటికి ప్రకాశించుచున్నది. ఆయాత్మసర్వమును తెలుసుకొను చున్నది. ఆయాత్మ ప్రకాశముచేతనే యీసమస్తజగత్తును ప్రకాశింపబడుచున్నది. అనుసరింపబడుచున్నది. తాను ప్రకాశించుచు ఇంద్రియాగుల ద్వారా ప్రకాశమును వెలువరించుచు తనప్రకాశముననుస రించి జగత్తుప్రకాశింప జేయుసచ్చిదానందస్వరూపమగు (తాను) ఆత్మగురుమూర్తికి నమస్కరించుచున్నాను.

౫. అఘటమః=అంతఃకరణ- సత్వసమిష్టి

ఛిద్రమః=జ్ఞానేంద్రియములు- సత్వవ్యష్టి

దీపము=ఆత్మ

కాంతి=జ్ఞానము.

ఆత్మజ్ఞాన మా యింద్రియములద్వారా ప్రకాశింపగా రజోసమిష్టి వ్యష్ట్యాత్మకమగు ప్రాణ కర్మేంద్రియములు, తమోస్థూలము- సకల ప్రపంచము అనుసరించి ప్రకాశించుచున్నది. తోచుచున్నవి. ఆత్మజ్ఞాన సత్వావరణల సంయోగముననె యీ సకలచరాచర ప్రపంచము తోచబడుచున్నదని తెలియబడుచున్నది. ఆసత్వావరణలేకయుండిన నియ్యవి తోచబడవు. సత్వావరణయందు వ్యష్టిభాగములుసమిష్టియగు యంతఃకరణానుకరణములు. అంతఃకరణద్వారానివియన్నియు ప్రకాశించుచున్నవి. సకలవ్యాపారములు అంతఃకరణసంబంధములే. అదిలేకున్నప్రపంచమే నిష్ప్రయోజనము. ఉన్నదో లేదో? లేనట్లె. ప్రపంచమునకాధారముఅంతఃకరణ. అవినిద్రామూర్ఛాసమాధ్యనుభవముల వలననొకప్పుడుండునదియొకప్పుడు లేకుండునదియగుట, దీనియునికియజ్ఞానమువంటిదేయగుట, ఇదియునాలాగుననెతోచిపోవుచున్నది. అజ్ఞానమెట్లు ఆత్మప్రకాశమందేకల్పితమై లేకపోవునోఅట్లే యంతఃకరణయు నాప్రకాశమందే కల్పితమై లేకపోవుచున్నది. దానితో పాటిప్రపంచమూ ప్రకాశమందేకల్పితమై లేకపోవుచున్నది.

తలమెత్తిచూడక్క నిగుడించునప్పుడు నీనేత్రములద్వారాచూచుశక్తిలేక చూచుజ్ఞానము ప్రసరించును. దానితోపాటు తెలుసుకొను(శక్తి) జ్ఞానము ప్రసరించుచున్నది. జ్ఞానమొకటియేకాని నేత్రాంతఃకరణ వృత్తులగు చూచుట, తెలుసుకొనుట, అజ్ఞానమునను సరించిప్రకాశించుచున్నవనిఅ నవలయును. అంతకు పూర్వమట నేదైన వస్తువున్నదో లేదో తెలియదు. చూచిన నొకరూపము గాన్పించును వెంటనే యది ముత్యపుచిప్పగనో లేక వెండిగనో తెలియబడును. నిద్ర నుండి మేల్కాంచునప్పుడు మత్తుగా దోచును. ఇంద్రియాదులున్నవో లేవో ప్రపంచమున్నదో లేదో తెలియదు. ఏదియో తెలిసినట్లుగా మత్తును దెలుసుకొనినట్లుగా తెలియగలదు. అప్పుడంతఃకరణయునికిగలదు. మత్తుబోయిన కొలదినేత్రాది యింద్రియములద్వారా జ్ఞానము ప్రసరించును. మొదట ప్రపంచమునరిగా గోచరముగాక మత్తుపూర్తిగా బోయిన కొలది స్పష్టమగును.

సమాధ్యనుభవ మప్పుడ నిర్వచనీయమగు బ్రహ్మానందమునందు తెలసినట్లు, మత్తుగానున్నట్లు, ప్రపంచము సరిగాతోచి తోచనట్లు అనంతరము దేహేంద్రియాదులున్నట్లు తానుఫలానాయనియు తనచుట్టములు శిష్యులు మిత్రులున్నట్లు గోచరమగును. తా నా సచ్చిదానంద

స్వరూపమగు యాత్మయేనని ధ్యానించునప్పుడు మత్తుదోచు టయు, మనస్సు యింకిపోవుచున్నట్లు ఏమియు తెలియనట్లు స్ఫూర్తిమాత్రస్వరూపముగా బృహదానందముగ (బ్రహ్మానందముగ) నున్నట్లునికియు ననుభవము వచింపనలవిగాని స్థితి.

ఇంతకుపూర్వము అంతఃకరణానుకరణమునకు ఇంద్రియాదిసమస్తజగత్తుతోచుననియును, ఈయంతఃకరణ మజ్ఞానమువలె జ్ఞానమందే మూలములేకతోచెననియు గ్రహించినారము. నిద్రాసమాధ్యనుభవములవలన మత్తుచేత యంతఃకరణ వృత్తియడగింపబడు యనుభవమువలనను తలంచినంతనదోచుచు లేకున్న లేకపోవునీ ప్రపంచమునకు తదనుకరణాధారమగు యంతఃకరణ కల్పితమేయనియు నిదియజ్ఞానకల్పితమనియు నిద్జ్ఞానమందుమూలము లేకయే కల్పింపబడెనని యును తెలియబడుచున్నది. ఈమనస్సనకొకవిధమగు శక్తిగలదు తలంచినట్టుగనాకారముధరించుటభావించినరీతిభ్రమపడుట ఇవితోచునప్పుడు ఇల్లని గోడని భార్యని మంచమని భర్తని తల్లియని భావించిన వెనువెంటనే యాయాసంబంధములుగల్గుటయు, గొంతెమ్మకోరికల యందాయాయాకారములదాల్చి క్రీడించియు సూక్ష్మబుద్ధిని విలోకించిన నీమనస్సేయీప్రపంచాకారముగదోచెనని స్పష్టపడుచున్నది. దీనిననుసరించి యాయారూపములు ప్రకాశించినట్లే ప్రపంచమంతఃకరణానుసరణ

మున ప్రకాశించుట యదిదీనికల్పితమేయని స్పష్టపడెడిని. ప్రపంచము యింద్రియముల ఇంద్రియములు అంతఃకరణమున నదియజ్ఞానమున నవిజ్ఞానమున దోచెననియుగ్రహింపవచ్చును. యింద్రియాదులు ప్రపంచము పంచభూతములేయగుటయు యివన్నియు అంతఃకరణమునుండి వెలువడినవగుటయుచిజ్జడాత్మకమగు మనస్సునకట్టి సామర్థ్యముండుటయు యీభూతముల ప్రారంభదశయే యాశబ్దస్పర్శాది విషయములు విపులీకరింప వలనుపడనిదశయే యామత్తనియు యదిపంచతన్మాత్రల దశయనియు నదియంతఃకరణతో పాటులేనిదగుచుండ వీనిని తెలుసుకొను తెలివిమాత్రము స్ఫురణమాత్రమైయున్నదనియు అవిజ్ఞానమే యనియును, ఇదియే సకలమును తెలుసుకొనునదియగుట పురుషుడనియు పంచభూతములు సూర్యచంద్రులు ఆత్మప్రకాశమగు పురుషునిచే ప్రకాశింపబడుచున్నవనియు తోచబడుచున్నవనియు తెలియబడుచున్నవనియు ఆపురుషుని పురుషుడందురనియు అపరాప్రకృతియందురనియు తదన్యమగు జగత్తును ప్రకృతి పరాప్రకృతి మాయజ్ఞానమందురనియు తెలియునది.

శ్లో॥ భూకం భాంస్యనలో నిలోంబర మహాన్నాదోహి మాంశుః
పుమాన్
ఇత్యాభాతి చరాచరాత్మకమిదం యస్యైవమూర్త్యష్టకం।

నాన్యత్కించన విద్యతేవిమృశతాంయస్మాత్ పరస్మాత్ విభోః
తస్మైశ్రీగురుమూర్తయేనమయిదంశ్రీదక్షిణామూర్తయే॥

టీ॥యస్యేవ=ఎవనియొక్క
మూర్త్యష్టకమ్=ఎనిమిది రూపములుగా
ఇందచరాచరాత్మకం=ఈ చరాచరరూపకమగు.
భూః-అంభాంసి-అనలః-అనిలః.
అంబర-అహర్నాథో-హిమాంశుః=భూమి జలములు,
అగ్ని, వాయువు, ఆకాశము సూర్యచంద్రులు.
పుమాన్=నేను అనుజ్ఞానము
ఇతి=అనునవి
ఆభాతి=ప్రకాశించుచున్నవో
విమృశతాం=విమర్శించువారలకు
యస్మాత్=ఏ
పరస్మాత్=ఉత్కృష్టుడగు
విభోః=వ్యాపకునికంటెను
కించన=కొంచమైనను
అన్యత్=ఇతరము
నవిద్యతే=ఉండదో-లేదో
తస్మై=అట్టి

శ్రీ గురుమూర్తయే= జ్ఞానయుక్తుడగు ఆత్మమూర్తి కొరకు

శ్రీ దక్షిణామూర్తయే= సచ్చిదానంద స్వరూపము కొరకు

నమయిదం=ఈ నమస్కారము.

తాత్ప॥ సచ్చిదానంద స్వరూపుడగు గురుమూర్తి యాత్మ నిరాకారనిరంజనాద్వితీయాఖండ నిర్గుణమూర్తియని యును విమర్శించు వారును భవపరులకు తదన్యమేమియును లేదనియును అట్టినిరాకారమున కాకారమును మూర్తిని జెప్పవలసివచ్చిన నాయాత్మయొక్క జ్ఞానమును, నందుకల్పింప బడిన నీపంచభూతములు సూర్యచంద్రులందుకు భిన్నులు గాదుగాన వీని నీ యాత్మయొక్క మూర్తియని వచింప వలయును.

౨. అ॥ ఆత్మకు జ్ఞానమవినాభావసంబంధమయినది. దానికి వేరైనదికాదు. దానికల్పితమగు యీ చరాచర మంతయు మిథ్యాభూతమైనను- ఎండమావులు తదారోపిత జలములు ఎండకన్యముగానటుల- ఆత్మకు వేరైనదిగాదు. అవిమెండయగునట్లు అంతయును ఆత్మయే. నిరాకారమగు ఆత్మయాలాగునకనుపించుటయే. ఈకాన్పించు నీరూపత్తును.

నీవెనిమిదికన్న వేరైనదికాదు. కానఆత్మరూపమే యది యనవలయును. జ్ఞానదృష్టికి నిష్కళంకాద్వితీయాత్మేకలదు.

సంకల్పసమాధినుండి ప్రపంచస్ఫూర్తి తోచునప్పుడు, తెలియునట్లుండునదియే యాత్మజ్ఞానమనియు, లేక తెలివని యును అనంతరము మత్తుగానుండుటయే యజ్ఞానమనియు భ్రమయనియు, అదిప్రపంచరూపముగా పరిణమించినదనియు ఆ పరిణమించుటయు, జ్ఞానమునుండియేయనియు నందుచేత నే ఎండనుగూడి ప్రకాశించు యెండమావులవలె యాత్మను గూడి యీ ప్రపంచము ప్రకాశించుచున్నదనియును నా యెండమావులు యెండదీప్తిచేత తోచబడినట్లే జగత్తు ఆత్మ దీప్తి- ప్రకాశము జ్ఞానముచేత తోచుచున్నదనియు ఇదియు నప్పుడప్పుడగుట అనిత్యమనియును మత్తుయొక్క- పరిణామ మగునప్పుడు నివియు నసత్యమే యనియు తెలియబడుచున్నది. ఎండయొక్క రూపమునా తోచుమావులని జెప్పునట్లాత్మరూప మాయప్రకటమేయగును. ఎండమావులు దీప్తికిని- దీప్తియెండ కెటుభిన్నముగావో విచారింపగాయెండగాక తది తరమెట్లులేవో యాలాగే జగంబులు జ్ఞానమునకు అదియాత్మకుభిన్నముగా విచారింప- ఆత్మ- బ్రహ్మము- అచలముగాక వేరైనదిగాదు. ఎండయుండాదీప్తి కలుగుటకు మూలము లేదు. అట్లేరూజ్ఞానము (సమాధ్యనుభవమును నిలువజాలని

జ్ఞానమే) ఆత్మయందు కలుగుటకు మూలములేదు. ఈ మూలములేని గుర్తెరిగే శరీరము ఉన్నట్లుండి ప్రపంచముల గల్పించి వానిని మాయముగావించి ఏమగునో తెలియకుండుటవలన లేకపోవుటవలన నేమియు లేనిదగును. ఇదియిట్లగుట తత్కల్పితములగు జగత్తసలే సున్నదియు ఎండమావుల వార్తకీడయినదనియు స్పష్టము. అట్టియెడ బ్రహ్మముగాక యింకొకవస్తువయే మున్నది? చరాచర జగత్తనగా చరించెడి చరించని పుట్టినశించెడిదని యర్థము. ఈ జ్ఞానముతోచిపోయెడిదగుట జగత్తనియు సూక్ష్మజగత్తనియుఅచరమగుటఅచరజగత్తగుచున్నది. పంచభూతములు సూర్య చంద్రులు మార్పులందుచు నొకప్పుడుండుచు నకుండుచు తోచిపోయెడివగుట చరజగత్తు. ఈ చరాచర జగత్తువిచారింపగా లేదనియు ఉత్కృష్టుడగు ఆత్మే-బ్రహ్మమే, అచరమే- నిష్కళంకమే సర్వదా నేకరీతినరలునదియును తెలియునది. ఈ అచరజగత్తు చరజగత్తున కంతరమునసనుండి యాడించున దగుట యంతః కరణమనదగును. ఇదిఆత్మశక్తి ఆత్మేచ్ఛయనదగును.

ఇదివరలో చేతనాచేతనముల విభజించి అచేతనము మిథ్యయనుచు చేతనముసత్యమనియు బోధించుచు నాత్మావలోకనమున స్వానుభవమును గలిగించి సమాధ్యనుభవముచేతనాచేతనముతోచిపోవునదియును యనుభవమునచానిని బానిని

కల్పింపబడిన సకల జగత్తును శూన్యముగా వించి యద్వయా ఖండాచలమే కలదని నిరూపింపబడియెను. దేహాత్మభ్రాంతి యందున్నప్పుడాత్మ తెలియఁబడుట దుస్తరముగుట యతిచంచలములగు నాయవస్థాత్రయానుభవమునకు సత్యమై జ్ఞానమై యానందమై యనుభవమొసంగ జాలుయాత్మజ్ఞానమునే ఆత్మజ్ఞానమనుచు నిర్వచించి। యిప్పుడు జ్ఞానమాత్మక వినాభావమని తోఁచిన సకల ప్రపంచనిర్మాణమనియు నదియుతోఁచుటే యనియు బోధింపబడెను. ప్రపంచ వ్యవహారమునకు శక్తి మూలమనియు నది తెలియబడనివానిదనియు మున్ముంద విచారించితిమి. జ్ఞానమే యాశక్తియగుట దానికేచిచ్ఛక్తి యనిపేరు.

ఇకతోఁచబడియులేని యీజగత్తుయొక్క సృష్టిస్థితిలయముల- సంబంధముబోధింపబడును.

శ్లో॥ బీజస్యాంతరి వాంకురో జగదిదం ప్రాఙ్నిర్వికల్పమ్పునర్।
మాయాకల్పిత దేశకాల కలనావైచిత్ర్యచిత్రీకృతమ్।
మాయావీవ విజృంభయత్యపిమహాయోగీవయస్స్వేచ్ఛయా।
తస్మైశ్రీగురుమూర్తయేనమయిదంశ్రీదక్షిణామూర్తయే।

టీ॥ మాయావీవ=ఇంద్రజాలకునివలె
అపి=యింగా
మహాయోగీవ=మహాయోగీశ్వరునివలె

యః=ఎవడు

స్వ యిచ్ఛయా=తనస్వభావముచేత

ఇదంజగత్తు=ఈపుట్టి నశించిపోవుసర్వము

బీజస్య=విత్తనముయొక్క

అంతః=లోపలనున్న

అంకురయివ=మొలకవలె

ప్రాక్=మున్ను

నిర్వికల్పమ్=వికల్పములేక అనగా భేదములేనిదిగా

పునః=తరువాత-మఱల

మాయాకల్పిత=మాయచేకల్పింపబడినదనగా లేకయే యున్నట్లని భావము

దేశకాలకలనా=దేశకాలముల సంబంధమచేత

వైచిత్ర్య చిత్రీకృతమ్=చిత్ర చిత్రములుగాజేసి

విజృంభయతి=విజృంభింపజేసినాడో

తస్మై=అట్టి

శ్రీగురుమూర్తయే=శ్రీగురుమూర్తియగు

దక్షిణామూర్తయే=సచ్చిదానందస్వరూపముకొరకు

నమయిదం=ఈనమస్కారము

తాత్ప॥ ఇంద్రజాలకులును నణిమాద్యష్టసిద్ధులు గల మహాసిద్ధులును ఎట్లువిచిత్రపదార్థములగల్పింతురో యాలా

గుననే విత్వమందు మొలక యెట్లుభేదరహితముగా నుండు నో యాలాగుననే భేద రహితముగానున్న యీ ప్రపంచ మును విచారింపగా నసలే లేనిదానిని తనస్వభావముచేత కల్పించి దేశకాలములకూటమిచేత చిత్ర విచిత్రములుగా విజృంభింపజేయు గురుమూర్తికి నమస్కారము

వి.అ॥ ఇదివరలో ప్రపంచముజ్ఞానముచేతకల్పింపబడిన దనియును నది ఆత్మయొక్క యంతఃకరణమే యగుననియు భావించితిమి. దానినుండి వివిధము కల్పింపబడుటను విచారిం పవలయును.

ఇంద్రజాలకుని మనస్సు విజృంభణా రహితముగనున్న ప్పుడు కొలది విచిత్రములు చేయబడుచున్నవి. విజృంభించి నప్పుడు సత్యములుగానమ్ముటకు వీలగునట్లు చిత్రము లుజరు గును. వ్యవహారమంతయు మనోవ్యాపారమను యనుభవము మనోకల్పితకార్యములను నింద్రజాలకుని మెడకుజుట్టుచున్నా ము. ప్రపంచనిర్మాణమున కాధారమగు జ్ఞానముప్రపంచమున కే కారణముగానున్నది. ఆత్మకు కార్యముగానున్నది. అనగా సవికారమునకు కారణముగా నిర్వికారమునకు కార్యముగా నున్నది. సగుణ నిర్గుణాత్మకమైయున్నది. ఇంద్రజాలకుని మనస్సు ఆయింద్రజాలకునకు తత్కృతకార్యములకు మధ్యవ

ర్తిగా నెట్లున్నదో యాలాగుననే జ్ఞానమాత్మకును సవికారము నకును మధ్యవర్తియగుట దీనినాత్మ కంతస్సని వచింపవనగును.

కర్తృత్వరహితుడగు నిర్వికారుడగు యింద్రజాలకుడు తనస్వభావముచేత- అనగామనస్సుచేత-ఎట్లుసకలకార్యములు చేయుచున్నాడను ప్రతీతిగలదో, అలాగుననేసకలమునకు గురుతరమగు ఆత్మలేక గురుమూర్తిస్వయిచ్ఛ అంతస్సుత, చేజ్ఞానముచేత- మూలమాయచేత- ఈసకలమును విజృంభింపజేయుచున్నాడు. అంతస్సన మనస్సు. మనస్సు చిజ్జడాత్మకమైనది. అభిమాన సహితమై సంకల్ప వికల్పాత్మకమగునది జడమనియు, వానిని వదలి శాంతమువహించి, శుద్ధసత్వమై ఈ ప్రపంచములకు నేనే యాధారమని గ్రహించిన స్వేచ్ఛ యే యయినచిత్తు తెలివనియు తెలియునది. మెతుకు అన్నముల కెట్టిసంబంధమో మనోమాయల కట్టివిభేదమేగలదు. ఆత్మ ప్రత్యగాత్మలను వ్యవహారముపోల్కి మాయామనసుల వ్యవహారమున్నది. జ్ఞానయుక్తమయినదగుట చిచ్ఛక్తి నిర్మలాంతఃకరణయని యందురు. మనస్సువ కెట్లు భావించునో యట్టిదగుశక్తియున్నప్పుడు బ్రహ్మచింతనచేత నట్టిదగుట నిజము. అప్పుడుజడాత్మక మనుటకు వీలేది? చిదాత్మకమన వలయును అదిజ్ఞానమే శుద్ధసత్వప్రధాన మాయయే యగును.

అజ్ఞాని యింద్రజాలకుని కర్తృత్వవ్యవహారముగల కార్యముల నిజమెఱుంగక పొరపడునట్లు-అజ్ఞానియే యీ సృష్టి రహస్యమును గుర్తింపజాలడనుట నిజము.

ఈపుట్టి నశించిపోవు జగత్తు ఆత్మశక్తియందు బీజరూపముననుండిన నీ బీజోత్పత్తి యెప్పుడని యెందువలన నని యోచనతగులును. సంకల్పములన్నియునంతఃకరణమందే బీజరూపముననున్న కరణి గొంతెమ్మకోరికల ప్రపంచము స్వప్నప్రపంచము మనసునందున్నట్లు ఉన్నవి. తోచుటయే గాని యసలే లేని వానికి బీజము లెచ్చట? ఎండమావు లసలే లేకపోయినను నున్నట్లు గోచరమగుచున్నవే! వాని యన్నిటికి బీజము లెందున్నవనిన నేమనివచింపవలయును? దీప్తితోచిన తోచుట స్వభావమని, యాలాగుననే యీ ప్రపంచము లు జ్ఞానమునతోచును. స్వభావము ఈప్రపంచముపంచతన్మాత్రలుగా అజ్ఞానముగా అదియిదిగా పరిణమించినట్లుయిదివరలో బోధింపబడుట, అజ్ఞానము ననుసరించి ప్రపంచములు భాసిల్లునవియగుట, బ్రహ్మతప్పతదన్యములేదని బోధించుట, ఇప్పుడు స్వయిచ్ఛచేత జగములు కల్పింపబడుననుటచేత ఆప్రపంచముల స్థితియేమి? లయమప్పుడెక్కడనుండునని యనుమానించువారలకు సమాధానముకై వచించిన విషయము. స్వేచ్ఛయొక్క శక్తిదెలసిన నా విషయము నిలువనేరదు. దీప్తి

యొక్కశక్తిదెలసిన ఎండమావుల బీజముల విషయ మెవ్వ డడుగును?

శ్లో॥ విశ్వంపశ్యతి కార్య కారణతయాస్వస్వామి సంబంధతః।
శిష్యాచార్యతయాతథై వపితృపుత్రాద్యాత్మనా భేదతః।
స్వప్నే జాగ్రతివాయయేష పురుషో మాయాపరిభ్రామితః,
తస్మై శ్రీగురుమూర్తయేనమ యిదం శ్రీదక్షిణామూర్తయే॥

టీ॥ యః ఏషపురుషో=ఏయాపురుషుడు
మాయాపరిభ్రామితః=మాయచేత పరిభ్రమించి
స్వప్నే జాగ్రతివా = (కలయందు, జాగ్రతయందు కూడా)
ఆత్మనా=స్వభావముచేత
శిష్యాచార్యతయా=గురుశిష్యులుగాను
తథైవ=అలాగే
పితృపుత్రాది=తండ్రితనయులు మొదలుగాగల
స్వస్వామిసంబంధతః=నిజకర్తృత్వాభిమానముగ
కార్యకారణతయా=కార్యకారణ రూపముగ
విశ్వమ్=విశ్వమును
భేదతః=భేదముగా
పశ్యతి=చూచుచున్నాడో
తస్మై=అట్టి

శ్రీగురుమూర్తయే=శ్రీగురుమూర్తికి

శ్రీదక్షిణామూర్తయే=సచ్చిదానంద స్వరూపునికి

నమయిదం=ఈనమస్కారము

తా॥ గురుమూర్తి యేమాయచే పొరబెట్టబడిన వాడై జాగ్రతయందు కూడా కలయందును గురుశిష్యులుగాను తండ్రి కొడుకులుగాను మొదలగు కర్తృత్వాభిమానముగలిగి కార్య కారణరూపముతో స్వభావముచేతనే తనయందే తానే యీ విశ్వమును జూచుకొనుచున్నాడు.

వి. అ॥ స్వప్నప్రపంచమునుమనస్సుకల్పించినది. అది రవ్వంతయని కంఠస్థానమందున జేరినప్పుడు గల్పించునని సామాన్యాభిప్రాయము. అదియే స్వప్నమునుగల్పించినది. ఆ స్వప్నమంతయు మనస్సే అప్రపంచమెంతో గొప్పగాగాన్పించినది. అదియు నష్టమూర్త్యాత్మకముగా దోచుచున్నది. అవియంతయువిచారింపగా మనఃకల్పితమే యైనను కానట్లును భిన్నభిన్నములుగాను తోచును. సత్యముగాతోచును. అష్ట మూర్త్యత్వముకల్పనగదా? అదిఆత్మజ్ఞానమునగల్పింప బడిన దిగదా? ఈమూర్త్యష్టకముమనస్సుచేత కల్పింపబడునప్పు డీ మనస్సే జ్ఞానమని స్పష్టమగుచున్నది. స్వప్నపోలికనున్న నీ ప్రపంచదశను విచారించిన నీలాటి మనస్సే దీనిని కల్పించి యీలాటి చర్యలను కల్పింపనగును. దీనిని జ్ఞానముకల్పించిన

దనియిది వరలో విచారించితిమి. అగునెడ జ్ఞానమే మనస్సు, మనస్సే జ్ఞానముగా తెలియబడుచున్నది. ఈయంతస్సు చలనము ప్రపంచముగ చలనరహితము నిష్ప్రపంచముగ తెలియుచున్నది. స్వప్నకల్పితమనస్సును జాగరదేహాకంతస్థానమందున రవ్వంతయని తెలిసినారము. జాగరకల్పితమనస్సును తెలియవలయుననిన సమాధి నిష్ఠాగరిష్ఠులగు జ్ఞానులుస్ఫురణమాత్రస్వరూపమసియు గురుజ్ఞప్తియని తెలుపు యనుభవమున జ్ఞానమనియే తెలియుచున్నది. దానిని దీనిని యీప్రపంచనడతల సరిజూచిన నిజాంశము తెలియకపడును.

ఆమనస్సు లేక అంతస్సు లేక జ్ఞానమునీకు లేక ఆత్మకుగునన కవినాభావమగుట తత్కృత కర్తవ్యమును నాత్మకే యారోచింపబడుట గురుమూర్తియే మాయచే పరిభ్రమింపబడి గురుశిష్యులుగా భార్యాభర్తలుగా భోక్తభోజ్యములుగా కార్యకారణములుగా గాన్పించుననుట. అందుచేతనే పోతన స్వానుభవ మిట్లులిఖించియున్నాడు.

క॥ ఒక పరిజగముల వెలినిడి
యొకపరి లోపలికి గొనుచు నుభయముతానా
సకలార్థసాక్షియగున
య్యకలంకము నాత్మమూలునర్థినుతింతుక్

శ్రీ యేసుప్రభువు- నేనేజీవమును- మార్గమును- సత్యమునై యున్నాననుటకును తాత్పర్యమిదియే. ఈయనుభవమును బ్రహ్మసూత్రములిట్లువాకొనుచున్నవి.

"నిత్యాపరోక్ష+అనపేక్షిత శాహ్యేంద్రియ నిష్కళంక వస్తుత్వ సర్వజ్ఞత్వం"–

అని సర్వజ్ఞత్వముగను- బ్రహ్మమునకు ధర్మములుగను నిర్ణయింపబడినవి- దీనినే శబళితబ్రహ్మ (ఈశ్వర లక్షణములుగ నిర్ణయింపబడెను. శక్తి- మాయా- వాదుల యుద్దేశ్యములుగ నిర్ణయింపబడెను. దీనియనుభవము

క॥ ఖర్వంబైన మనంబది
నిర్వచనముజ్ఞప్తిమాత్ర నిర్వీచికయే
సర్వగ్రహణము సర్వము
సర్వజ్ఞత్వంబదెవని సల్లక్షణమో॥

సకలమత సమన్వయము-

శ్లో॥ విశ్వందర్పణదృశ్యమాన నగరీతుల్యం నిజాంతర్గతమ్।
పశ్యన్నాత్మనిమాయయాబహిరివోద్భూతంయథానిద్రయా।
యస్సాక్షాత్ కురుతే ప్రబోధ సమయేస్వాత్మానమేవాద్వయం।
తస్మైశ్రీగురుమూర్తయేనమయిదం శ్రీదక్షిణామూర్తయే॥

టీ॥నిజాంతర్గతం= తన అంతస్సునంగు బొందబడిన అనగా తనమనస్సునందున్న

విశ్వం=సమస్తమును
యథానిద్రయా=నిద్రయందలి స్వప్నమురీతిగా
దర్పణదృశ్యమాననగరీతుల్యం=అద్దమందుగాన్పిం
చుచున్న- సకలవ్యాపారములు జరుగుచున్న-పట్ట
ణముపలె
ఆత్మనా=స్వభావముచేత
మాయయా=మాయగా అనగా లేకయే
బహిరివోద్భూతమ్= బయటికి వెలువరింపబడు
చున్నవి- (అట్లుతోచుచున్నవి)
ప్రబోధసమయే=జ్ఞానోదయకాలమునందు
యఃపశ్యేత్=ఎవడు తెలుసుకొని
అద్వయ=రెండవది లేని
స్వాత్మానమేవ=స్వస్వరూపమునే
సాక్షాత్కురుతే=సాక్షాత్కరించుకొనుచున్నాడో
స్వానుభవియగుచున్నాడో
తస్మై=అట్టియనుభవమునుపొందుచున్న
శ్రీగురుమూర్తయే=శ్రీగురుమూర్తియగు
శ్రీదక్షిణామూర్తయే=సచ్చిదానంద స్వరూపుని
కొరకు
నమయిదం=ఈనమస్కారము

తా॥ అద్దమునందు సకల వ్యాపారములు జరుగుచున్నపట్లనెట్లునిజముగాలేదో లేకుండిన నందెట్లు గాన్పించెడినో నాలాగుననే సచ్చిదానందస్వరూపుడగు (ఆత్మ) గురుమూర్తి నిజమనస్సు (జ్ఞానము) ఐందుస్వాభావికముగాలేకయే యీ విశ్వమును వెలువరించుచున్నాడు. జ్ఞానోదయకాలమునందు రెండవదిలేని తనస్వస్వరూపమును దెలుసుకొని సాక్షాత్కరించుకొని స్వానుభవానందమును బొందుచున్నాడని భావము.

వి. అ॥ చిన్నదగు అద్దములో సకల వ్యాపారములు జరుగుచున్న మహానగరము పోలిక నీప్రపంచ మంతయును నిజాంతస్సునందు తోచుచున్నది. ఆకాశమందలి నీలపీతాదులకు వలె స్వప్నమందలి వ్యవహారమువలె యీజాగర వ్యవహారమున్నది. భూతద్దమునందలి సూక్ష్మతరమగు బొమ్మలు చాల పెద్దవిగా గాన్పించునట్లు విశ్వమురవ్వంతదగునా నిజాంతస్సునందు అనగా నవినాభావ నిజశక్తియందు జూపట్టుచున్నది. తెలియబడుచున్నది. తెలుసుకొనుచున్నది. అందలి విశ్వము లేకయే బయలునకు వెలువరింప బడుచున్నది. వెలువరింప బడెడి దంతయు తెలియబడుట తెలుసుకొనుట యందే యిమిడియున్నదగుట యాయంతస్సునందే యిమిడియున్నదిగాని దాటిపోలేదు. ఆమహానగరమద్దమందేయిమిడి

యున్నది. అట్లె నిజాంతస్సున స్వీబ్రహ్మాండమంతయుసూక్ష్మతర మైయుండి యింతటిమహాస్వరూపమున గోచరింపబడుచున్నది.

సమాధిమూర్ఛ సుషుప్తుల యందిలేని వ్యవహారము లేనటుల-జాగర స్వప్న ములయందు- ఎండలో నెండమావులు లేకయే యున్నట్లు- యీవిశ్వము లేకయే యున్నట్లు తోచుట స్వభావము. ఈ విశ్వమంతయు నారవ్వంతలోనిదగుట ఆర వ్వంతయు యున్నట్లుండునదగుట యిదిలేకున్న యున్నట్లుండి ననుస్వతస్సిద్ధమైనర్వదానొకరీతినుండునది. సకలద్వంద్వావస్థలు లేనిది. నిర్విషయ మైనది. భావాతీత నిర్గుణ నిష్కళంకాద్వయ సాక్షాత్కారస్వానుభవమని వచించుటయు వ్యవహార రీతిగా యని యెఱుంగవలసినదే.

నిష్కళంకము నిష్కళంకమే, గాని కళంక సహితమను టయసంభావ్యము. నిస్తరంగమహాసముద్రమునందొక యంగు వంతబుద్బుదము నిజముగానున్న నుకళంకమనుటకు సాహ సింతుమా? అది యున్నట్లుతోచుచుయుండినచో నిక నిష్క ళంకమునకు కళంకమును నిర్వికారమునకు సవికారమును నెట్లు ముడిపెట్టనగును? ఆలాగున మహాణు స్వరూపమగు నంతస్సు లేక మూలమాయ గురుజ్ఞప్తియున్నట్లున్నది. కాని లేదు. దానియందింత బ్రహ్మాండము తోచినను మిథ్యాభూతము. స్వప్నప్రపంచము స్వల్పమగు మనస్సున దోచుటలేదా? ఈ

మనస్సు యీప్రపంచమెట్లులేవో యట్లే జాగరము దానిని కల్పించిన నామనస్సు నట్లేలేవు. ఈసర్వమును గుర్తెరింగే శరీరమేమియులేదు. సర్వదాయుండునది. యద్వితీయ స్వాను భవరూపమేమో య - - - ॥

ఆయర్థమును రహస్యత్రయమున నిట్లిమిడియున్నది.

మూలకారణముయొక్క అభావములేనిది అనగా కార ణములేనందున కార్యమునులేదు. కారణకార్యము లేనందున తనంతటతానే పుట్టినదిన్నీ తనంతటతానే నశించే శరీరమును తెలిసేటందుకొరకేమీలేదు.

స్వప్నమందు కనుపడునటువంటి శరీరముల వలెను, ఆప్రకారముగాను, (ఈప్రకారము రజ్జుసర్పమువలెను స్థాణు పురుషునివలెను భ్రాంతికల్పితము. ఆకాశమందలి నీలపీతా దులతో పోల్చదగినదిగా నున్నదీనిని తెలిసి, ప్రయోజనమేమి)

ఈబ్రహ్మస్వరూపము మోక్షస్వరూపము సాక్షాత్కా రమయ్యెను. ఎవడో అనిర్వాచ్యుడు అయినస్వానుభవమందు (జగత్తు) ఏమిలేదు.

సారాతిసారము నమృతబిందూపనిషత్తిట్లుసూచించు.

శ్లో॥ నవిరోధోనచోత్పత్తి ర్నబద్ధోనచసాధకః ।
నముముక్షుర్నవైముక్త ఇత్యేషాపరమార్థతా ॥

తా॥ నాశనము, ఉత్పత్తి, ఉపాసకుడు, ముముక్షువు, ముక్తుడు మొదలగునవిలేవు. ☞ ఇదే సత్యమగు తత్వము.

ఓం తత్సత్.

శ్రీ

గురులీల

వేదాంత బోధా సంకీర్తనము

శ్రీసద్గురుభ్యోనమః

౧

ప॥ మనసుమర్మము • మఱతురే మండీ
జను లార • విూ రీ
ఘనపథంబును • గాంచరే మండీ॥ మన॥

మనసు మర్మము • నరయకూరక
మనసును గుది • యింపవలెనని
మనసుబడిమొద • రంతెగాని
గణియింప రిసు • మంతలాభము॥ మన॥

చింత జేసెడి • రీతిగా మది
వింత వింతగ • మూటి దోచును
సుంతయోచన • సేయుడీ సి
ద్ధాంతమై తన• రారు సుండీ॥ మన॥

తలపులో గాం • తెమ్మ కోరి
కలదావ్యవ • హారముండునె
కలనుదోచు • ప్రపంచంబీ
ఇలయు మానస • కల్పి తంబె॥ మన॥

సచ్చిదా • నందరూపము
నిచ్ఛయించిన • మాత్రముననా
యుచ్ఛదశను • నంది యెంతో
స్వచ్ఛమై వెల్గుచునుండద॥ మన॥

వలివేటి • రామకృష్ణుడు
మల్లాది • నాగభూషణు
తెలియనేర్పిన • సులభమార్గము
తెలియజాలిన • వెలుగు వెలుగై॥ మన॥

౨

ప॥ కలవిధంబును • గలయజూడక- కలతజెంది తీ
నిలువరించియు• నిజముదెలియగ- నిలుకడేనై తీ॥కల॥
స్థూలదేహ • మేనటంచు - బేలనైతి నీ
కాలగతిని• మార్పగ నియా- గోలమాని తీ ॥కల॥
ఇంద్రియాళి • యేనెయుంచు - సందువెదకి తీ
ఇంద్రియాళి • నావెయనెడు - సందుదెలసి తీ ॥కల॥

మానసంబె • నేనటంచు - ధ్యానముంచి తీ
మానసంబె • నాదెయగుట - నేనెమిగిలితీ ॥కల॥

కలనుదోచు • కాయమందలి - కలవిధంబు నూ
కలయ వెదుక • పై విధంబున - తెలియానయ్యె నూ ॥కల॥

ఊతగగొని యా • యుపదేశంబును - లోతుతరచ గా
ద్యోతకంబగు • దృశ్యమునక - తీతమైన నీ ॥కల॥

మొద్దునిదుర • యందు లేవి - నుద్దులేవి యూ
హద్దులేని • నేనెయున్న - వద్దు తేలె నూ ॥కల॥

స్థిరముగాక • తిరుగుచున్న - వరుసలన్నిటీ
ఎఱుగుచున్న • మఱిగిపోని - ఎఱుకేనై తివ నీ ॥కల॥

కలవటంచు • లేవటంచు - కలన టగచు నూ
నిలిచి తెలియు • తెలివి నేనై - మెలగుచుంటి నీ ॥కల॥

అందు నిందు • నెందు నుంత - సందు వీడ కా
నందమాత్ర • రూప మును నే - బొంది యుంటి నీ ॥కల॥

వెలుగవే ఆోక • వెలుగు గోరక - మలిన రహిత మై
చలిన రహితా • ద్వైత మూచు - వెలుగుచుంటి నీ ॥కల॥

తోవ రహిత • వలీ వేటీ - రామకృష్ణు నీ
భావ లివి మల్లాది నాగ - భూషణు బ్రోచెను ॥కల॥

౩

ప॥ చిత్ర మూ • సూత్ర మె
ఉంగ వి• చిత్ర మూ ॥చిత్ర॥

1 ఎండలోఁ తోఁ • చేటిమావులు
ఉండె ననుటకు - వీలుగాకను
మెండు పోఁకల • బోఁవు చుండే
దండి బాటను • దరచి చూడ ॥చి॥

౧ తలచు చుండిన • మాత్రమున నే
తెలియ జాలిన • యిలయు నందు
మెలగు చుండిన • జీవులును బాఱి
పలుకు లవ్వాడు • తథ్య మనవా ॥చి॥

౨ అందున దోఁ • చేటివారలు
నందలి ప • దార్థ జాలము
నందలి వ్యవ • హార మంతయు
ముందు వెనుకయు • మనసె కాదా ॥చి॥

౩ వాద భేదము • లాడుకొనుచు
ఖేద మోదము • లొందు చుండి
నాది నీదని • యాటలాడుచు
భేది లేకను • మఱుగుచున్నది ॥చి॥

1 నీ నెమ్మనం • బదిగో కంఠ
స్థానమందున • జేరి యింకి
లోన స్వప్న • ప్రపంచంబు
గాను మాఱిన • యోజ జూడ ॥చి॥

2 అందున దో • చేటివారలు
నందలిప • దార్థ జాలము
నందలివ్యవ • హారమంతయు
ముందు వెనుకయు • మనసె కాదా ॥చి॥

3 వాదభేదము • లాడుకొనుచు
ఖేదమోదము • లొందుచుండి
నాదినీదని • యాటలాడుచు
నేదిలేకను • మఱుగుచున్నది ॥చి॥

౪ ఐంద్రజాలక • మానసంబు
మందమై గా • వించుకార్యము ల
మందమై యొన • రించుపనుల
చందము సరి • పోల్చిచూడ ॥చి॥

౫ జాగ్రత లో • కంపుసరణి
జాగ్రతగ వి • మర్శింపుము

యుగ్రిమహాచు • మనసుజేయు
యుగ్రచేష్టలె • యివ్వి కావా ॥చి॥

3 ఇందున దో • చేటివారలు
నిందలి ప • దార్థ జాలము
నిందలి వ్యవ • హార మంతయు
ముందు వెనుకయు • మననెకాదా ॥చి॥

४ వాద బేధము • లాడుకొను చు
ఖేద మోదము • లొందుచుండి
నాదినీకని • యాటలాడుచు
నేది లేకను • మఱగుచున్నది ॥చి॥

1 జాగరత్స్వ • పంచకల్పనా
భోగకారణ • మైన మన మల
యోగ సమా • ధి లక్ష్యార్థ
భోగులగు వా • రికే యెఱుక ॥చి॥

2 సంకల్ప రూ • పంపు మనసు
యింకిపోవుచు • మత్తుడై ని
స్సంకల్ప రూ • పంపు తెలివై
సంక లేకను • వెలుగుచున్నది ॥చి॥

ప తెలియబడునవి • మాఱిపోయిన
తెలుసుకొను నీ • యునికి దోచె
తెలుసుకొనునది • తెలివి కాదా
తెలివె నీవని • తెలియ లేవా ॥చి॥

౧ మూడుగుణముల • మూడవస్థల
మూడుకాలము • లందు నెపుడు
గోడుజెందక • మార్పుజెందక
నేడజూచిన • వెలుగుచున్నది ॥చి॥

౨ తెలివి యందున • దోచుజగములు
తెలివి యందున • నాడు జగములు
తెలివియందున • బోవుజగములు
తెలివి చలనము • లేకనున్నది ॥చి॥

౩ తెలివి మించిన • దేదిలేదు
తెలివిఁదెల్పున • దేది లేదు
తెలివి ఖండము • గాకనున్నది
తెలివి తెలసి తెలియకున్నది ॥చి॥

౪ తెలివె బ్రహ్మము • తెలివెసర్వము
తెలివెజ్ఞానము • నోంకారము
తెలివె సచ్చి • దా నందము
తెలివె తెలియుము • ముక్తికాంత ॥చి॥

1 స్వప్న మెప్పుడు • బుట్టి యున్నది
స్వప్న మెచ్చట • నెంపబడియెను
స్వప్న మెందున • లయము జెందెను
స్వప్న రూపమె • జాగరంబు ॥చి॥
2 తెలియువానికి • మూలమేది
తెలియు దానికి • మూలమేది
తెలుసుకొనునది • తూలిపోయెను
తెలియబడునవి యసలె! లేవు ॥చి॥
3 వట్టి బాహ్యము • బుట్టలేదు
పుట్టి నట్లు • పెఱిగినట్లు
గిట్టి నట్లు • దోచుచుండుటె
గట్టిగా • దెలసిన జాలును ॥చి॥
4 తెలివె యాత్మని • తెలివె నేనని
తెలియజాలిన • తెలివితోడు త
తెలివి బొందిన • తెలియకుండిన
తెలివె యసలని • తెలియజాలుట ॥చి॥
5 తెలియని దాన • నా భాన
తెలియనయ్యెను • తెలివితోచెను
తెలివిలో గను • పించె భ్రమయును
తెలియబడెను • కృష్ణ మాతయు

3 గతిని గానక • తప్పిపోయి
వెతలనొందితి • మనగ నేల
వెతలు గలవా • కలదదొక్కటె
అతిరహస్యము • బట్టబయలు ॥చి॥

1 నామరూప • క్రియారహిత
వ్యోమాతీత • వలివేటి
రామకృష్ణ • గురునిజాడ
నే మహాత్ముడె • ఱుంగ జాలునో ॥చి॥

2 దోపిసను మ • ల్లాది నాగ
భూషణుని • దరిజేరి సం
తోషమగ్నుని • జేసినా యా
వేషభాషల • విధము దెలియుట ॥చి॥

౪

ప॥ ఔర మాయ • మోహి నీ
నీరహస్యమంత • నేటిబయలాయనె ॥ఔర॥

అ॥ నీరూపంపు • నిరూపణంబు
నెఱుగనేరని • వారల కతి
నేరమగును • వైరమగును
భారమగును • ఘోరమగును ॥ఔర॥

నెలవునందే • నిలుకడా
విలాస లాలిత • విలోక నంబుల
చలాచలాల • చలోక్తులా
అలోక పాలన • నలంకరింప
ఖలులాగుంపు• కలవరింప
చలన మొంప • జలదరింప ॥ఔర॥
కారణ కార్య • కారిణీ
స్వైరత నా • చారము మార్తువ
సారా సారి • విచారిణివై
నేరము జేయుచు • నేరని పోలిక
నేరమెంతువ • గారవింతువ
బీర మెంతువ • సారమొంతువ ॥ఔర॥
ధృఢతరమను నీ ధృఢమును గన మా
గడబిడపడు నీ •గొడవను గనమా
వడివడి జను నీ • వడివడి గని నా
కడచిచని నీ • గడబిడమాను
జడుపును మాను • విడుపును మాను
వెడదను! మాను • ఎడదనుమాను ॥ఔర॥
మూల మెంచ • లేనేలేక
లీలామాత్ర • రూపంబుల

వేలకు వేలను • దాల్చి యా
కీలు బొమ్మల • నాటాడించ
కేళీగాంచ • నాలకించ
గోలగాంచ • నేలాకించ ॥ఔర॥
ఆగమాంత • వలివేటి
యోగి రాజగు • రామకృష్ణుడు
నాగభూషణ • నామధారికి
రాగ ద్వేషా • రామ మంతనె
భోగ మంతనె • వేగమంతనె
త్యాగమంతనె • మోహ మంతనె ॥ఔర॥

౫

ప॥ అది యే • మో - ముతే • మో
విదిత • మే - కా • దా ॥అది॥

గొంతెమ్మ కోర్కెలనునే - చింతసేసెడు సంతలోపల
వింతవింతగ దోచువడిజగ-మంతయును దోచను నెమ్మదికి॥అ॥
నామరూపాత్మకప్రపంచము - నామహిమంబుచే గల్గినను నే
వ్యామోహమందితినాయను - నేమాయనను నెమ్మదికి ॥అ
నేను జగములు లేకయుండిన - నేనునకు లక్ష్యార్థమై
పూని వెల్గును బ్రహ్మపదమని - ధ్యానముంచిన నెమ్మదికి॥అ

ఎండమావులు వేడియందున - నుండురీ తీ జగము నాయం
దుండునంచును నచలముండును - నెండవడినను నెమ్మదికి ॥అ
స్వల్ప ముకురమునందు చిత్రమ - నల్పమై గాన్పించుభంగిమ
హాల్పమా నాయందు జగములు - కల్పితంబను నెమ్మదికి ॥అ
తోచుచుండెను దృశ్యమంతయు - యోచింపగ నసలులేదుగ
ఆచాయనె లేను నేను - తోచుటెయను నెమ్మదికి ॥అ॥
చలన రహితంబైన దేమని - తెలియుగోరితి తెలియబోయితి
తెలియనైతిని నిలువనైతని - తెలుపుచుండిన నెమ్మదికి ॥అ॥
వలివేటి రామకృష్ణుడు - కల్లయిదియని కానిదనియని
మల్లాది నాగభూషణు - యుల్లమురంజల్లజేయుట ॥అ॥

౬

ప॥ఉన్నది యున్నట్లుగనుండజూచితే•సన్నగిల్లునభిమానమురా
సున్నమైనకర్తృత్వంబేదీ • తిన్నని తెన్నని తెలియుమురా॥ఉ
నామరూపముల్ నాశనమందును- వ్యామోహాము జెందకుమా
కామ క్రోధముల్ గల్గితీరును-నీమనమందున నిల్పకుమా ॥ఉ
బాలుడుపంచ దారచిలుకా - కారముభేదించును రా
తీరని శోకము జెందును నాయా-కారము భగ్నంబైననురా॥ఉ
రూపము నాశంబైనను శర్కర - కేపాటును గలుగదురా
ఆపోలిక నాశంబైనను నామ-రూపములసలుదినిలుచునురా॥ఉ

పంచదారలక్షించుచు నామరూ - పంబులబ్రేమించనిచో
మించినద్వంద్వాదులు నిన్నావ - రించునే కలతయుగలదా॥ఉ
నిర్వికారమగు నిజరూపంబును - సర్వకాలము గమనింపక
ఖర్వంబై ద్వంద్వాదులు తమతమ - గర్వంబునువిడుచునురా॥ఉ
ఎండమావులు లేకుండిన నుండిన!- నెండకెయ్యెడసంగమమూ
ఉండిననూడిన విశ్వమంత నీ-కుండునె విషయసంగమమూ ॥ఉ
ఎండయు వేడియు - నెండమావులు నెంద్రైయుండెడి రీతీ
యండత్రయంబును నిండు తేజము - క్కండే బేధంబేదీ ॥ఉ
నానాత్వంబును రామకృష్ణుడు - నాగభూషణాగులు నూ
ధ్యానమాత్రమే ధ్యానాతీతము బ్ర - హ్మానందంబేకమురా॥ఉ

౭

వ॥ గురువులమంచును• దిరుగుచుండెదరు । సరియగు బోధను•
గఱపెదరా । ఎఱిగిన దేదో • గరువము వీడియు ।స్థిరమగు
బుద్ధిని • వరయుదురా ॥గు॥
పంచభూత ప్ర• పంచమంతయూ। నెంచగ ।నెదయునిచిం•
తించెదరా । కించిద జ్ఞతను గ్రహించలేదని గుఱి । తించి
యమీార్పరి • కించెదరా ॥గు॥
మొద్దునిదురలో • హద్దులేని యాల । శుద్ధమేమీారగుట•
బద్దమగు నా । కద్దనులేదను • వద్దపునీడలు । సుద్దుల
యగుటయు • సిద్దముగదా ॥గు॥

అందును నిందును • నందులేక యా। నందరూపం • బుందుగదా । ఎందును లేనీ • బొందియందున । నెందుకు స్థానం • బుంతురయా ॥గు॥

మొదదున నుండిన • పద్మమందును । సదమలంబు గో • చరమగునా । మదియే నమ్మిన • మాఅప్పుజెంది యా । విధమగునే యది • విదితమెగా ॥గు॥

నూటిగ భ్రూకుటి • దాటిన ముక్తని । కాటుకకన్నుల • గలపెదరా । ఏటికి శ్రమవహిం• యించెద రిది సరి। కాటే కాదని • వదలెదరా ... ॥గు॥

గాలినిబట్టిన • కదలదు మనియని । బేలల నటునిలు • పందగునా । గాలియెనిల్పునె • కదలని చోమది । యే లాగున బోధింతురయా ... ॥గు॥

ముద్రను నిల్పిన • ముక్తియటంచును । భద్రమటంచును • బలికెదరా । నిద్రలో నిల్లే • నిల్పిన సీదగు । ఛిద్రము వీడని • చెప్పెదరా ... ॥గు॥

చచ్చినదాకా • నచ్చపు నిదుర । వచ్చినదాకా • వధ మునసే । పొచ్చెములేకన • పుచ్చిన కాలము । వచ్చును ముక్తని • వలికెదరా ... ॥గు॥

జీవసమాధిని • గావలెనని మీా । భావము లందల • పం
దగునా । జీవంబులంగల • లో విడనాడిన । జీవులకేగతి•
చెప్పెదరో ... ॥గు॥

మహిమలు జూపిన • మాత్రంబుననే । మహా నీయత్వమ్మ
మరేడి నా । మహిమలన్నియు • మహిలోవల వే । మ
హి మది లోదని • మఱచితిరో ...॥గు॥

దామోదరాదులు • తల్లోకంబులు । నామరూపమా •
నందురుగా । నామరూపముల్ • మీామదికల్పన । నేమ
నుచును ధ్యా • నింతురయా ...॥గు॥

భావాతీతము • పరమ వస్తువే। భావింపగ మీారై • పర
గాదరే । దేవునకడపటి• దివసంబునమీా । కేవిధి తీర్పును
నిచ్చునయా ... ॥గు॥

భ్రాంతిపడుట ప్ర • పంచమందున। చింతిల్లుటయని• చెప్పె
దరా । చింతలు గల్గని • చిత్ప్రకాశము । భ్రాంతియునే
వడి • పట్టునయా ... ॥గు॥

జరిగినజన్మము • సల్పిన పుణ్యము । గురువుల గూర్చని
కూసెదరా । తెలియబడునవి • కలవంటివెగద । కరుపక
సత్యము • కపటములా ... ॥గు॥

సేవనుజేయుగ • శిష్యులజేర్చుక। నోవోకొన్నవ • చించె
దరా। పావనత్వమును • బడయుగోరిమిము। సేవించిననీ •
చేతలాకో ... ॥గు॥

కడతేరగ మిముజే • రెడివారలకడు। నియమములచే బా •
ధించెదరా। సులభమార్గముల • చోద్యముగోరిన। వడచు
లాటయూయని • బలికెదరా ... ॥గు॥

గురువ్రులగొల్చియు • నెఱుగంజాలిన। సరియగు బోధాం •
శంబులనూ। కరుపక శిష్యుల • తరియింపునకై। తిరిగిన
మందురి • జేమిటాకో ... ॥గు॥

బాలుకు వచ్చిన్నని • బట్టుకొన్నచో। కాలకవిడుచుట •
కాంచెదమా। పోలికబోధా • లించిన చెడుటకు। మూ
లంబందురె • లీలగదా ... ॥గు॥

అంచితముగ సం • ధ్యాంబువుగ్రోలిన। పంచదారనుప •
మించినచో। మించిన భక్తుం • డంచును పూర్ణుం। డం
చును • బిరుదిప్పించెదరా ... ॥గు॥

యోగిరాజగు • రామకృష్ణుడూ। నాగభూషణ • నాము
వకూ। ప్రేమతోను బో • ధించిన పరం। ధామవిష
యము • తరచెదరా ... ॥గు॥

౮

మంగళమని • మంగళమని-మంగళమనరే
మంగళమని • పాదరెగురు-మాన్యులాకు నూ ॥మం॥
అండపిండ బ్రంహ్మాండములకు-నండయౌచునూ
దండిగవెల్గు • చున్న శ్రీధర-స్వామివారికి ॥మం॥
నామరూప • క్రియరహిత-వ్యోమాతీతుఢా
రామదుగు • శివరామ-దీక్షితులకూ ॥మం॥
అఖిల • వర్ణంబులకును-నతీతమయినా
అమలుకంబౌ • లూరి యప్పా-రావుకూ ॥మం॥
నిరతిశయా • నందమగుచు-నిగమవేద్యమౌ
పరమపద • మైనపరిశ-చన్నయ్యకునూ ॥మం॥
సల్లతు • నాదు లకును-సాక్షిగవరలు
మల్లేపెద్ది • కృష్ణబ్రహ్మ-మాన్యునాకును ॥మం॥
సంగరహిత • మైన పంమ-మంగళికళయా
సింగుకుల • శేఖరుడగు-శుభకర్ణునకును ॥మం॥
పరవాక్కై • నగని-పల్కు-లేనియా
పరశివా • నందనా-ఇంద్రస్వామికీ ॥మం॥
వెలుగులకును • వెలుగౌచునెప్పుడు-వెలుగుచున్నయా
వలివేటి • రామకృష్ణ-గురుస్వామి కి ॥మం॥
చల్లని బోధా • మృతమును-చిల్లగనొసగూ
మల్లాది నాగ • భూషణ-పోష్యకుకు • ॥మం॥

మహనీయులగు కొండలి సంకీర్తనము.

ప॥ మేలుకొను సద్గురునరేణ్యా-మేలుకొను శిభుదాగ్రగణ్యా
మేలుకొను ప్రావిణ్యపుణ్యా-మేలుకొనవయ్యా గురువరా॥మే॥
బ్రహ్మసత్యము జగన్మిథ్యని-సమ్మతిగ శిరమందు కరమిడి
నమ్మజెప్పియు నేననేతెర-జిమ్మికను మనినా గురువరా ॥మే॥
ఎండమావులరీతిగను బ్ర-హ్మాండముఖనిఖిలాండములు నీ
వుండజూచిన నచలమంతట-నిండియుండనిన గురువరా ॥మే॥
పంచభూతాత్మకంబగు ప్ర-పంచమను శుష్కా-టవికి బల్
పంచదశియను వహ్నినిచ్చియు-మంచినది గనుమనిన గురువరా
ఊడిపోయ్యే దీని కడగా-జూడుమని దయచేత బాగా
షోడశాక్షరి చెప్పిచూపిన-మూఢమనోగమ్య గురువరా ॥మే॥
ఉన్నదదిగో చూడు నిర్భయ-లెన్నగాయీలేని యెఱుకను
సున్న జేసియు నంతటను నిక-నున్న దేదనిన గురువరా ॥మే॥
వేదశాస్త్ర పురాణగాధల-వాదములునీ కేలనని యిల
ద్వాదశాక్షరి యొసగిబ్రోచిన-బోధగురురాయా గురువరా॥మే॥
స్థూలసూక్ష్మముగానియచలము-పాలుబోదది యేమియునుటకు
మూలమేలేక నగుమాయము-లీలయేయనిన గురువరా ॥మే॥
అందముగ కుందుర్తి శ్రీచల-మేంద్రనామము బొంది శివుడే
మందజనముక్తికిటువచ్చిన ము-నీంద్రుడేయనినగురువరా॥మే॥
శిష్ట జనవర శేషకవిమిము-స్పష్టముగ నెరనమ్మియుండెను
ఇష్టమొసగుమ కరుణతో పర-మేష్ఠి సమరూపగురువరా॥మే॥

శ్రీయుత గొంది అంజయ కవికృత సంకీర్తనము.

ప॥ కను గొను టకు తర మా-గురు మహి మా ॥కను॥

పుట్టువులేకను • భువిప్రమాణమున • కగోచరంబై
విజ్ఞానమునకు • విరివి దెలియకను • సుజ్ఞానంబనె
చూపులకంగక • యింద్రియాదులకు • విలక్షణంబై
సత్యము తానై • వెలుగుచునున్నది ॥కను॥

దృశ్యపథంబున • కగ్రభాగమై • శబ్దరూపరస
గంధంబులకును • విలక్షణంబై • మాటలకందక
మఱుగు వజెందక • నిత్యసత్య • శుద్ధకేవల
నిరాకార • నిరంజనుని ॥కను॥

దివాకరుడు లో • కములను భాసిల • జేయుచున్నవడి
యొకయంతరిక్షము•కడవలన్నిటియందు•వ్యాపించిన విధమున
మిన్నుమన్ను • సమస్తభూత • జాలములందున
వ్యాపించిన యా • సద్గురుమహిమ ॥కను॥

స్వప్రకాశమగు • సువర్ణసూర్య • కాంతాచార్యుని
యప్రమేయమగు • స్ఫూర్తిమాత్రమగు • పాదపద్మము
అచలరూపమని • దృశ్యప్రపంచం • బితరముకాదని
సతతము అంజయ • చాటుచునుండెను ॥కను॥

౬

ప॥ ఎటులా యీ సంసారా • సాగర మందూ
ఏలాగు: చరియించుటా • సద్గురుమూర్తి ॥ఎటు॥
అటులనిటుల దిరిగె మనసును • నాపుటనుటది వెఱ్ఱితనము
నిన్ను నీవు గనినతోడను • నీకుగలదా మనసుజాడా ॥ఎటు॥
అన్నమయాదికోశములంటకనునీ • వున్నయునికినిగాంచుమా
మన్ననతో గురుమహిమ తెలుసుకనీ • వున్నవాడవుగమ్మికా ॥ఎ
స్వప్రకాశంబైన బ్రహ్మము • అప్రమేయంబై వెలుగంగ
కార్యకారణమైన మనసు • గలుగునా తలపోయనీకు ॥ఎటు॥
సంసారమును జూడగా • సంకల్పమనుచు
స్వానుభవము నాచార్యులూ • సూచించిరీ
సమరసైక్య భావములచే • స్వస్వరూపము దెలసినంతనె
స్వప్నమం దప్పరసలతో • యీప్సితార్థమువంటి నిజమా ॥ఎటు॥
మాయాద్వంద్వము లేకయూ • మాయాతీతమై
మాయామయ పాదము గూడి • ధ్యేయమేగలదూ
మాయమనసునుమర్మమునుసదు • పాయముగ బేధించు వెనుకను
మాయమనసే లేక చిద్ • రూపమైవెలుగొందు నాత్మ ॥ఎటు॥
తెనాలి పుర వరమునసూ • ధ్యానరూపమై
జ్ఞానులకే గానబడు సు • జ్ఞానమఠమునసూ
సూర్యకాంతమ గురువరుండను • స్వప్రకాశము వెలుగుచున్నది
ఇందుముఖి గోంపియాజయ • వందనములర్పించెనసుమీ ॥ఎటు

౧౦

మంగళము నిగమాంత మహనీయరూపునకు
మంగళము ఆద్యంతా భేద్యునకును
మంగళము నిత్యనిర్మలకళా తీతునకు। మంగళం సద్గురు బ్రహ్మ
మునకు । జయతు జయమంగళం నిత్యశుభ మంగళం

పంచ శిఖరములందు పంచ భావము లెఱిగి । పంచవృత్తులు
మాని పరమహాచు । నింద్యా నింద్యములు లేని నిర్మలాతీతు
డా । నిరుపమానందునకు నిత్యారతీ॥జయతు॥

ఎఱిగి యెఱుగని యెఱుక ఏకమగు బ్రహ్మమని। యెఱి
నట్టుల తాము యెంచు చుంద్రు। ఎఱిగి యెఱుగని యెఱు
నెఱిగినది యేమానో। ఎఱిగించు గురువరున కేకారతీ ॥జయ॥

గొంది యంజయబిలచి మందబుద్ధిని మాన్పి । సందేహమును
బాపి సదానందు జేసి । సువర్ణ రూపుడయి త్రైవర్ణమునుమీఱి
సువర్ణ సూర్యకాంతా చార్యునకును ॥జయ॥

క॥ గురువరు డెఱిగించిన పని
నెఱిగియు భరమని యెఱుగక * నెద నీ సరణిక్
కరిపించితి నక్షరమును
సరసులు దొరలిన దోసగుల * క్షమియింప దగున్॥

DBA000003173TEL



సంపూర్ణము.

National Library,

జ్యో తి ష ర హ స్యం

1 వ భాగం 2—0—0

ఈగ్రంథమును జ్యోతిషము నేర్చుకొనువారి కత్యంతా వశ్యకము. జ్యోతిశ్శాస్త్రజ్ఞులుకూడా దగ్గరనుంచుకొన వలసిన దే. చక్రములు, రాశులు, ఇత్యాదులతో నలరారు చున్నది. ఇది సూరవరపు సుబ్బారాయుడుగారిచే లోకోపకారంబు నిమిత్తము వ్రాయబడి సులభశైలితో నలరారుచున్నదిగాన జ్యోతిశ్శాస్త్రజ్ఞులిందలి వర్గులు, దశలు, ముహూర్తములు, అంతర్దశలు, మహాదశలు, ఫలములు, నక్షత్రములు, తిథివారములతో సహా యెవరిజాతకము వారేనేర్పుచెయి జూచుకొనవచ్చును.

జ్యో తి ష ర హ స్యం

డిటో 2 వ భాగం 2—0—0

ఇది పైదానియందు విడచిన కొన్నివిషయంబులు చేర్చి అచ్చు తెనుగుగా అందరికిని అర్థమగునట్లు అతిచాకచక్యముగా పైవారిచేతనే వ్రాయబడినది. ఇదియుకూడ జ్యోతిషవిద్యార్థులకు అవసరమైన గ్రంథమని వేరే మనవి. దీనిని గురించి యింతకెక్కువ వ్రాయనవసరములేదు. చంద్రునికి దివిటీచూపించిన సామెతగాయుండును.

కొండపల్లి వీరవెంకయ్య,

శ్రీసత్యనారాయణ బుక్కుడిపో,